సంపుటం 12 సంచిక 28

రిజిస్టరీ నం H. 46 స్థాపితం 1925

గోలకొండపత్రిక

30—1—1959 హైదరాబాద్ శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

101020

పాఠశాలలకు సగం దినం సెలవు

ఉద్యోగులకు కూడా సగం దినం పర్మిషన్ అవకాశం

హైదరాబాద్, జన 29

హైదరాబాద్, వెస్టిండీస్ జట్టులమధ్య 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో జరిగే క్రికెట్ పోటీని తిలకించే అవకాశం నిమిత్తం 30వ తేదీనాడు జంట నగరాలలోని పాఠశాలలన్నీ సగంరోజు మాత్రమే పనిచేస్తాయి. విద్యాశాఖ డైరెక్టర్ డా॥ రాంలాల్ సగం దినం సెలవు రేపు ప్రకటించారు. క్రికెట్ ఆట సందర్భంగా 31వ తేదీ శనివారం సెలవుప్రకటించ బడింది.

ఈక్రికెట్ ఆట చూడదలచిన జంటనగరాలలోని ప్రభుత్వోద్యోగులకు శుక్రవారం 30 వ తేదీ సెలవు మంజూరుచేయవచ్చునని లేదా 2 గంటల నుండి వెళ్ళిపోవడానికి అనుమతి ఇవ్వవచ్చుననికూడా ప్రభుత్వం ఒకప్రకటన చేసింది.

ఆహారధాన్యాల ఎగుమతి పరిస్థితి: శ్రీజైన్

కలకత్తా, జనవరి 29

దేశంలో ఆహార రంగమందు నికృష్టపరిస్థితి దాటిపోయిందనీ తత్ఫలితమే కొన్ని చవగాలు తీసుకుంటే వాణిజ్య పంటల్నే కాక ధాన్యాల్ని కూడా మనం ఎగుమతి చేయగలమనీ కేంద్రాహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అఖిలభారత కేంద్ర మహిళా ఆహార సంఘం ఐదో వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రకటించారు. అభివృద్ధికర వ్యవసాయం, సరైన నిల్వల ఏర్పాటు, ఆహార అలవాట్లమార్పు, తులాహారం పొదుపుతనం ఇందుకు ముఖ్యమని ఆయనచెప్పారు.

సమాజాభివృద్ధికార్యక్రమాల్లో అనధికారులకు అధికప్రాముఖ్యం

ప్రపంచ శాంతికి కామన్వెల్తు పద్ధతే శరణ్యం

ప్రాచ్య పాశ్చాత్య విభేదాల పరిష్కారానికి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అభిప్రాయం

ఇండో- బ్రిటిష్ సంబంధాల ప్రశంస

లండన్, జనవరి 29

శీతలయుద్ధ వాతావరణం కరిగిపోవాలంటూ రష్యాప్రధాని నికిటా క్రుశ్చేవ్ కావించిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ ప్రపంచ రాజ్యాలన్నీ పరస్పరం సన్నిహితం కావడమే అవసరమనీ యుద్ధపు ఒత్తిడుల వల్ల ఆశక్యకమయ్యే ఒప్పందాల మూలంగా నయినాసరే సాన్నిహిత్యం కుదిరితే మంచిదేనని అన్నాడు.

గతరాత్రి లండన్‌లోని భారతీయ ప్రతిభా రచయితల సంఘం వారు ఇచ్చిన రిసెప్షన్ విందులో పాల్గొన్న మాక్మిలన్ యుద్ధపు ఒత్తిడుల మధ్య ఒప్పందం– సంధి కుదిరితే మంచిదని తన ప్రసంగాంశానికి పేర్కొనగా ప్రేక్షకులంతా ఏమాత్రం సద్దుచేయక ఇంకేమి వ్యాఖ్యానిస్తాడో అన్న శ్రద్ధ కనబరిచారు.

ఈ విందుకు 800 మంది అతిథులు [illegible] పాకిస్తాన్ [illegible] దంప [illegible] బ్రిటిష్ [illegible] అతిథులలో [illegible] మాక్మిలన్ ముందుగా తాను తయారుచేసుకున్న ప్రసంగాన్ని చదువుతూండా అప్పటికప్పుడే మాట్లాడుతూ భారతదేశాన్ని గురించి భారతదేశ ప్రముఖుడయిన ప్రధానిని గురించి ఇండియా- బ్రిటన్ పాన్నిహిత్యాన్ని గురించి ఉగ్గడించాడు- తరువాత లేబర్ పార్టీ డిప్యూటీ లీడర్ జేమ్స్ గ్రిఫిత్స్ మాట్లాడుతూ మాక్మిలన్ అభిప్రాయాలను బలపరిచాడు-

మాస్కోలో సోమవారంనాడు జరిగిన రిసెప్షన్లో దినోత్సవ విందులో కావించబడిన క్రుశ్చేవ్ ప్రసంగాన్ని నేరుగా మాక్మిలన్ ప్రస్తావించలేదు గాని "ఒక ఒప్పందం, ఒక శాంతిసంధి అవసరమని అందుకే ప్రయత్నించినప్పటికీ ఆ శాంతి సంధి విజయవంతం కావడానికి కూడా కొంతవ్యవధికోరుతున్నాం" అన్నాడు- కామన్వెల్తు జీవనవిధానమే సరైన జీవన విధానమనీ కాగా ప్రపంచశాంతి సౌహార్దాలు తప్పక మాపక్షానే ఉంటాయన్న మా విశ్వాసంలో తభావతు ఏమీఉండదనీ ప్రధానము సత్యబద్ధమూ అనిమేము నమ్మిన విషయాలను గురించి కాలంగూడా మాకు అనుకూలంకాగలదనీ మాక్మిలన్ పేర్కొన్నాడు. నియమాలు, నిబంధనావళి అంటూ ఏమీలేకుండానే విశాలంగా విస్తరించిన కామన్వెల్తు మహావృక్షం విశిష్టతను ఆయన ప్రస్తావించారు– నియమ నిబంధనాలు లేకపోయినా ఆ నియమ నిబంధనలపట్ల గౌరవభావంతోనే కామన్వెల్తు కార్యాటయిందనీ ఆగౌరవ భావం మీకూ మాకూ ఉందనీ కామన్వెల్తులో బ్రిటన్, భారతదేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే సహాయం రాజ ప్రధానమైనదనీ బ్రిటిష్ ప్రధాని వివరించాడు-

భారతదేశంలో పెట్టుబడులు ఉంచడంలో చారిత్రాత్మకమయిన పాత్రను బ్రిటిష్ సుస్థిరార్థిక వ్యవస్థను నిర్వహించగలదని మాక్మిలన్ ప్రకటించాడు-

ఇండో-బ్రిటిష్ సంబంధాల ఉగ్గడింపు

భారతదేశ పంచవర్ష ప్రణాళికకు భారీయెత్తున తాను సహాయపడగల్గుతున్నందుకు గర్విస్తున్నామని కూడా మాక్మిలన్ అన్నాడు.

[4 వ పేజీచూడుడు]

మొనాకోలో రాజ్యాంగం రద్దు

పార్లమెంటుతో సరిపడక ప్రిన్స్ రేనియర్ చర్య

మొనాకో, జనవరి 29

అంతర్జాతీయజూదపు కేంద్రంగాను, టూరిస్టు కేంద్రంగాను ప్రసిద్ధికెక్కి ఫ్రెంచి భూభాగం చేత పరివృతమయి ఉన్న మొనాకో రాజ్యంలో రాజ్యాంగాన్ని రద్దు పరుస్తూ ప్రిన్స్ మూడవ రేనియర్ ఒక బ్రాడ్ కాస్టు ప్రకటన చేశాడు. గతయేడాదినేషనల్ కౌన్సిల్ (పార్లమెంటు) విరుద్ధ విధానాలకు తన ఓర్పు నశించిందనీ 1959 బడ్జెటునుఅది పరిశీలించనే లేదనీ ప్రిన్స్ రేనియర్ అన్నాడు.

మొనాకో పార్లమెంటులో 18 స్థానాలున్నాయి. ఈ పార్లమెంటు రాజుకు పరమ సంఘంగా మాత్రమే వర్తించవలసి ఉన్నప్పటికీ ఏడాదిక్రితం డా॥ జోసెఫ్ నిమన్ నాయకత్వానగల స్వతంత్రుల జాతీయ యూనియన్ ఎన్నికలలో మెజార్టీ పొంది ఎక్కువ అధికారాలకై పోరాటం ప్రారంభించింది. మొనాకో రాజు తన అధికారాలను వదలుకోదలచడం లేదు.

ఆరు శతాబ్దాలుగా మొనాకోను పాలిస్తున్న గ్రిమాల్డి వంశంలో ప్రిన్స్ రేనియర్ (వయస్సు 35) 31వ రాజు, ఈతడు మాజీ హాలీవుడ్ తార గ్రేస్ కెల్లీ భర్త.

హైదరాబాద్ సాయం కళాశాల దినోత్సవపు తెలుగు వక్తృత్వ పోటీ

హైదరాబాద్, జనవరి 29

ఫిబ్రవరి రెండోవారంలో జరిగే హైదరాబాద్ సాయంకళాశాల దినోత్సవం సందర్భంగా నిర్వహించబడిన తెలుగు వక్తృత్వ పోటీలో యీదిగువ వారు బహుమతి పొందారు:

శ్రీ జి. రాములు (బి-ఏ రెండో సంవత్సరం), శ్రీ గౌతం(బి-ఏ రెండో సంవత్సరం)-

ఖమ్మంలో రాష్ట్ర రాజకీయ మహాసభ

ఏప్రిల్ చివరి వారంలో

ఖమ్మం, జన 29

ఏప్రిల్ ఆఖరు వారంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ మహాసభఖమ్మంలో జరుగుతుంది.

డి-సి-సి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన 44 గురు సభ్యులుకల స్వాగత సంఘం ఏర్పాటు చేయబడింది కూడా. ఈ వారంలో ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో యీ నిర్ణయాలు గైకొన్నారు; మంత్రి శ్రీ జె- వి- నరసింగరావుకూడా సమావేశంలో ప్రసంగించారు-

ఇద్దరు దొంగల అరెస్టు

హైదరాబాద్, జన 29

సికింద్రాబాద్‌లో గడచిన సంవత్సరమంతా సర్వసాధారణమైపోయిన సాయంత్రపు చోరీలకు సంబంధించిన బంగారు ఆభరణాలను కొన్ని వస్తువులను పోలీసులు హరిహరసింగ్ కుమారుడు పన్నాసింగ్‌వద్ద పట్టుకున్నారు.

గత శుక్రవారంనాడు పన్నాసింగ్ కవాడీగూడావద్దఅరెస్టుచేయబడ్డాడు పన్నాసింగ్‌వద్ద తాళాలు బద్దలుకొట్టే పరికరాలు కూడా పట్టుబడినాయి. యీ పన్నాసింగ్ ఢిల్లీ, లాహోరుల్లో అనుభవంఉన్న దొంగయేనట.

మహాపత్ ఖాన్ అనునాతనిని కూడా పోలీసులు అరెస్టుచేసి అతనివద్ద దొంగిలింపబడిఉన్న అయిదు సైకిళ్ళను, ఒక కుట్టు మిషన్‌ను, బంగారు వస్తువులను వస్త్రాల్ని స్వాధీనపరుచుకున్నారు.

కరీంనగరు తాలూకా భూస్వాముల ఆగడాలు

ఇద్దరు శాసన సభ్యుల ప్రకటన

కరీంనగర్, జన 28

కరీంనగర్ తాలూకాలోని కొందరు పెద్ద భూస్వాములు ఆగడాలుచేస్తున్నారని శ్రీ పి. చొక్కారావు [ఎం-ఎల్-ఏ], శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు [ఎం-ఎల్-ఏ-] లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ భూస్వాములకు పోలీసుల మద్దతు కూడా ఉన్నదట. ప్రజలకు నిష్పాక్షికంగా న్యాయంఅరిగేటట్లు ప్రభుత్వం శ్రద్ధ వహించాలనీ, నేరంచేసిన భూస్వామి స్థాయి ఏదయినప్పటికీ ఆయనను శిక్షించ వలసినదేననీ వారు కోరారు.

కిసాన్ సభా కార్యకర్తలపై ఉన్న కేసుల్ని ఉపసంహరించుకోవలసిందిగా కూడా వీరు కోరారు.

సిమ్లాలో హిమపాతం వల్ల పైపుల్లో నీళ్ళు గడ్డకట్టిన స్థితి

సిమ్లా, జన 29

సిమ్లాలో యీవేళ హిమపాతం తీవ్రమై పైపులలోని నీరుకూడా గడ్డకట్టి పోవడంతో నీటికోసం పైపుల్ని వేడిచేయాల్సి వచ్చింది! నిన్న సాయింత్రం ప్రారంభమైన హిమపాతం యీ ఉదయంవరకూ కొనసాగింది. ఇలాంటి పరిస్థితే 1954 లో ఒకసారి సంభవించినప్పుడు 23 అంగుళాల హిమపాతం రికార్డయింది. ఈ ఉదయం సిమ్లాలో 10 అంగుళాలు, జకూ, ఛరాబా మున్నగు ఎత్తయిన చోట్ల 20 నుండి 30 అంగుళాలవరకు మంచుపడింది.

.....

బి.బి.సి. అధిపతిచే బ్రాడ్ కాస్టింగ్ భవనం సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 29

భారత దేశంలో కొద్దిరోజులపాటు పర్యటన జరపడానికి వచ్చిన బ్రిటిషు బ్రాడ్ కాస్టింగు సంస్థ, అధిపతి, సర్ ఇవాన్ జాకోబ్, ఆయన సతీమణినిన్న సాయంత్రం బ్రాడ్ కాస్టింగుభవనంలో సంగీత కచ్చేరికి హాజరయ్యారు-ఆతరువాత, వారి గౌరవార్థం ఆకాశవాణి డైరెక్టరు జనరలు శ్రీ జె-సి-మాథుర్ యిచ్చిన విందులో పాల్గొన్నారు-

రాష్ట్ర జనసంఘ మహాసభలు

మే మొదటివారంలో గూడూరులో

గుంటూరు, జన 29

ఆంధ్రప్రదేశ్ జనసంఘకార్యవర్గం యీనెల 24,25 తేదీలందు గుంటూరులో సమావేశమై రాష్ట్ర జనసంఘ మహాసభలు మే 2,3 తేదీలలో నెల్లూరు జిల్లా గూడూరులో జరుపాలని నిర్ణయించింది-

వచ్చే జూన్‌లో అనంతపురం జిల్లాలో రాష్ట్రజనసంఘ వర్కర్‌లకు ఒక స్టడీ క్యాంపు నిర్వహించబడగలదు కూడా.

జనసంఘ యూనిట్లు పనిచేస్తున్న ప్రతిచోట మున్సిపల్, పంచాయత్ ఎన్నికలలో పోటీ చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. ఏప్రిల్ నుండి జూన్‌వరకు సభ్యత్వ ఉద్యమం నిర్వహించాలనీ, యీ గడువులో వెయ్యి గ్రామాలలో పర్యటించి సంఘ కార్యక్రమాన్ని సంఘయూనిట్లులేని మరో అయిదు జిల్లాలకు విస్తరింపజేయాలనీ తీర్మానించింది.

ఫిబ్రవరి 8 న కాశ్మీర్ దినోత్సవం జరపాలనీ ప్రదర్శనల ద్వారా బహిరంగ సభల ద్వారా కాశ్మీర్ సమస్యను ప్రజలకు విపుల పరచాలనీ రాష్ట్రజనసంఘ కార్యవర్గం నిర్ణయించింది.

'అధ్యయన శిబిరాలు వారికి శిక్షణ కేంద్రాలు'

పట్టంచేరులో కేంద్ర సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే అభిభాషణ

భేదరహిత సహకారం అవసరం: ముఖ్యమంత్రి

హైదరాబాద్, జనవరి 29

అభివృద్ధి కార్యక్రమాల అమలునకు సంబంధించిన విషయాలలో అనువైన నిర్ణయాలు తీసుకొనేందుకు వీలుగా బ్లాక్ డెవలప్‌మెంటు కమిటీలలోని అనధికార సభ్యులకు ముమ్ముందు ఇతోధిక అధికారాలు ఇవ్వబడుతాయని కేంద్ర కమ్యూనిటీ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడిక్కడ తెలియబరిచారు. అభివృద్ధి శాఖ అధికారులకువలెనే అభివృద్ధి కమిటీలలోని అనధికారులకు కూడా శిక్షణ నివ్వాల్సిన అవశ్యకతనాయన పేర్కొన్నారు.

పట్టంచేరులో యీఉదయం ఎం.పి.లు, ఎం.ఎల్.ఏల స్టడీ సర్కిల్ శిబిరానికి ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపిన సమావేశములో శ్రీ డే ప్రసంగిస్తూ పై అభిప్రాయం వెల్లడించారు.

వారంరోజుల పాటు సాగే యీ శిబిరంలో నేడు 17 గురు ఎం.పి.లు, మరో 17గురు ఎం.ఎల్.ఏ.లు చేరారు: మరికొందరు ఒకటి రెండు [illegible] ఈనాయంత్రం శిబిరంలోని వారు ఐదుగ్రామాలు సందర్శించారు, రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు. జనవరి 31నుండి ఫిబ్రవరి 4 వరకు వీరంతా శ్రమదాన కార్యక్రమంలో పాల్గొంటారు.

నేడు మాజీ ఢిల్లీ ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మప్రకాశ్ అధ్యక్షతన "మనం మనదేశం" అను అంశంపై చర్చాగోష్ఠి జరిగింది.

అధికారులకు శిక్షణ నివ్వే సంస్థలే అనధికారులకుకూడా శిక్షణ నివ్వజాలవనీ ఉభయుల పనులు వేర్వేరు అనీ కాగా అనధికారుల శిక్షణ ఉద్దేశంతోనే యీ స్టడీ సర్కిల్ శిబిరం ప్రారంభింపబడిందనీ కేంద్ర మంత్రి శ్రీ డే తన ప్రసంగంలో తెలియబరిచారు.

అధికార యంత్రాంగం ఎంతసమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ అది ఒక పరిమిత పరిధిలోనే పనిచేయ గల్గుతుందనీ కాగా అభివృద్ధి కార్యక్రమాల సంపూర్ణ విజయానికి ప్రజాసహకారం అవసరమనీ కాలట్టిఅధికారయంత్రాంగవుకృషికి పూరకంగా సహాయకంగా ఉండేందుకు ప్రజా నాయకత్వాన్ని ప్రజాసంస్థల్ని ప్రోత్సహించాలనీ శ్రీ డే అన్నారు. పైనున్న నాయకుల ద్వారా గ్రామస్థాయిలో ప్రజా నాయకత్వాన్ని నిర్మించే ఉద్దేశంతోనే తానిటువంటి స్టడీ సర్కిల్ శిబిరానికి ఎం.పి.లను, ఎం,ఎల్.ఏ లను పంపించదలిచానని శ్రీ డే పేర్కొన్నారు.

బ్లాకు స్థాయిలో పంచాయత్ సమితులను ఏర్పాటుచేసి పరిపాలనా వికేంద్రీకరణపథకానికినాందిపాడినరాష్ట్రం కనుకను, కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రశంసాపాత్రంగా అమలుజరుగుతున్న రాష్ట్రం కనుకను యీస్టడీ సర్కిల్ శిబిరం మొట్టమొదటిసారిగా నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్‌నే ఎన్నుకొన్నామని కేంద్ర మంత్రి శ్రీ డే వివరించారు.

ముమ్ముందు ప్రయోజనకరంగా ఉండగలందులకు పంచాయత్ సమితుల అధ్యక్షులకు కూడా ఇటువంటి స్టడీ సర్కిల్ శిబిరాలు నిర్వహించాలని తలపోస్తున్నట్లాయన వెల్లడించారు. తన శాఖ ఏర్పాటుచేసిన భారత కిసాన్ యాత్రలవల్ల చాల మేలు చేకూరిందనీ అలాగే ఇటువంటి స్టడీ సర్కిల్ శిబిరాలు కూడా లాభప్రదం కాగలవనీ ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్టడీ సర్కిల్ శిబిరాన్ని ప్రారంభిస్తూ 80 శాతం జనాభా నివసించే గ్రామాలు అభివృద్ధి చెందనిదే దేశం సాంఘిక రాజకీయార్థిక రంగాలలో ప్రగతి చెందనేరదన్నారు. పరిపాలనను వికేంద్రీకరించి అన్ని స్థాయిలలో పరిపాలనలో గ్రామస్థులు సన్నిహితులు కావడమే ప్రగతికి మార్గమని ఆయన పేర్కొన్నారు. ఉత్సాహము, నిజాయితీలతో పనిచేస్తే ప్రాథమిక కష్టాలను తరించి ప్రయోగ పూర్వకంగా 20 బ్లాకులలో ఏర్పరచిన పంచాయత్ సమితులు నిజంగావిజయవంతం కాగలవన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు.

కమ్యూనిటీ అభివృద్ధి పథకం ఆంధ్రులకు కొత్త కాదనీ 1946 లో స్వదేశీయ ప్రకాశం మద్రాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫిర్కా అభివృద్ధి పథకమంటూ అప్పట్లో ప్రవేశపెట్టి ఉన్నారనీ 1947 లో ప్రకాశం మంత్రి వర్గ పతనానంతరం ఆ పథకం కొనసాగింపబడకపోవడం దురదృష్టమనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. మహోన్ముడు కూడా గ్రామాలు అభివృద్ధి చెందనిదే దేశాభివృద్ధి ఉండదని [illegible] రని ఆయన ప్రస్తావించారు ఇవ్వాళ్ళు పట్టణాల అభివృద్ధి వినియోగించబడుతూవచ్చినకరణం యిప్పుడు కమ్యూనిటీ అభివృద్ధి పథకం ద్వారా గ్రామాలకు తరలగలదని ఆయన అన్నారు.

కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం ఉత్తర్వుధా,ఆపజయకారిఅనివిమర్శించే వారిని ప్రస్తావించి ముఖ్యమంత్రి వీరంతా పట్టణాల్లోనినిమెంటు రోడ్లను దాటి ఒక్కడుగైనా పెట్ట నివిమర్శకులని అన్నారు. గ్రామస్థుల్లోచైతన్యం వచ్చింది. పట్టణ ప్రజల సౌకర్యాలను వారుకూడా తమహక్కుగాడిమాండు చేస్తున్నారు- ధన,శ్రమ, వస్తురూపేణా తమ ప్రాంతాల అభివృద్ధికి తాము కూడా తమబాధ్యతల్ని నెరవేర్చాలన్న గుర్తింపు గ్రామస్థుల్లో కలిగిందని అని శ్రీసంజీవరెడ్డి తెలియజేశారు.

పార్టీ భేదాలు, ప్రాంతీయభేదాలు, అధికార అనధికార భేదాలు ఏవీ లేకుండా సర్వులూ సహకరించి పని చేయదగిన రంగం కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమ రంగమని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్లానింగ్ మంత్రి ఉపన్యాసం

దేశాభ్యుదయానికి భారతీయ సంపత్తిని మూర్చేకన్న మానవశక్తుల్ని సమకూర్చడం ప్రధానమని ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యపద్ధతిని అధికార వికేంద్రీకరణ జరిగి అభివృద్ధి కార్యక్రమాలు విజయంచెందాలంటే సర్వులు సహకారమూ అవసరమని ఆయన కూడా విజ్ఞప్తిచేశారు. ప్రజావ్యవస్థలు నిర్ధారించే అభివృద్ధి కార్యక్రమాలను వారి సహకారంతో విజయవంతంగా అమలుజరిపేసమర్థవంతమైనయంత్రాంగంగా మాత్రం అధికారులు ఉండాలని శ్రీ వి. బి. రాజు ఉద్బోధించారు.

పరిశ్రమలశాఖజాయింట్ డైరెక్టర్ డా॥ ఆర్. వి. రావు వెంటరాగా యీవేళ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పట్టంచేరులోని గ్రామీణ కళలూ వృత్తుల కేంద్రాన్ని సందర్శించి అక్కడి కృషిని అభినందించారు. ఈ పట్టం చేరు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులో యిప్పటికి 159 మంది కళాకారులు తర్ఫీదు పొందారు.

పశ్చిమజర్మనీ చంద్రునికన్న చాలస్వల్పదూరంలోనే ఉంది

యుద్ధమో, జర్మన్ శాంతిసంధియో నేటికి అనుసరించదగిన పద్ధతులని గ్రోమికో హెచ్చరిక

మాస్కో, జనవరి 29

"కొత్త యుద్ధానికి తయారు తింటూ అణ్వస్త్రాలనుకూడ బెట్టడమో లేకపోతే జర్మన్ శాంతిసంధిని కుదుర్చుకోడమో రెండే యీనాడు అనుసరించదగిన పద్ధతులు. నేటి అతిప్రధాన అంతర్జాతీయ సమస్య జర్మన్ శాంతిసంధి సమస్య" అని రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు పార్టీ కాంగ్రెసులో ప్రకటించాడు'

పార్టీ కాంగ్రెసు ప్రారంభ సమావేశానికి పాశ్చాత్య దేశాల విలేఖరులందరనూ రానిచ్చారు గాని నేడు పాశ్చాత్య దేశాలలోని పత్రికల కమ్యూనిస్టేతర విలేఖరులకు ప్రవేశం యివ్వలేదు.

అంతర్జాతీయ పరిస్థితిని పశ్చిమ జర్మనీ నాయకులు సరిగా గ్రహించినట్లు లేదని కూడా గ్రోమికో అన్నాడు. అణ్వస్త్ర స్థావరాల్ని ఏర్పరిస్తే పశ్చిమ జర్మన్ ప్రజలు భద్రత పొందుతారను కోరాదనీ రష్యాకు పశ్చిమ జర్మనీలోని మారు మూల ప్రాంతానికి గల మధ్య దూరం చంద్రునికి రష్యాకుగల దూరంకన్న ఎంతో తక్కువఅని గ్రహించాలనీ గ్రోమికో హెచ్చరించాడు. వర్సెయిల్స్, లోకర్నో, మ్యూనిక్– ఇవన్నీ యుద్ధ భీభత్సాలకు సంకేతాలుగా నిలిచాయన్న మాట మరువరాదని కూడా ఆతడన్నాడు.

డల్లెస్ ప్రకటనల్ని ప్రస్తావించి గ్రోమికో వాటిలో ముసుగువేయబడిన యుద్ధపు బెదిరింపు తప్ప వేరే ఏమీలేదన్నాడు. రష్యా భయపడదనీ, యుద్ధమేవస్తే దురాక్రమణదారుకే అపూర్వ పరాజయం తప్పదనీ, అతడు తెలిపాడు.

లాల్‌పా విమానాశ్రయంలో విడ్కోలు నిచ్చారు-

నేడు బొంబాయిలో డ్యూకాఫ్ ఎడింబరో ఏరీ మిల్క్‌కాలనీని సందర్శించి అక్కడే విందు గుడిచారు. ట్రాంబేలోని అణుశక్తి సంస్థను ఆయన నేడు గంటన్నరసేపు సందర్శించారు-

ప్రిన్స్ ఫిలిప్ ఎల్లోరా గుహల సందర్శన

బౌరంగాబాద్, జన 29

డ్యూకాఫ్ ఎడింబరో ప్రిన్స్‌ఫిలిప్ ఎల్లోరా అజంతా గుహల సందర్శనార్థం యీ సాయంత్రం చికల్‌థానా విమానాశ్రయంలో దిగినప్పుడు అక్కడజేరిన వేలాది ప్రజలు ఘన స్వాగతమిచ్చారు. బొంబాయి అటవీ మంత్రి శ్రీ భగవంతరావుగాజే, బౌరంగాబాద్ కమిషనర్ శ్రీ జి. వి. రెడ్డి ఆహ్వానించారు- భారత్ స్కౌట్లు–గైడ్లు గౌరవ వందనం సమర్పించారు.

వెంటనే ప్రిన్స్‌ఫిలిప్ ఎల్లోరా గుహలకు వెళ్ళారు. అక్కడాయన గంటన్నర గడిపారు- కేంద్ర పురాతత్వశాఖ సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎన్. దేశపాండే ఆయనకు ముఖ్యమైన 10, 16, 21. 29 నంబరు గుహల్ని చూపించారు.ఆయనకైలాస గుహలోనే గంటసేపు గడిపారు.

రేపాయన అజంతా చిత్రాలు సందర్శిస్తారు.

రాత్రిళ్లు మంత్రుల ఇళ్ల ముందే నివాసం

ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వకుంటే, నాల్గోతరగతి రాష్ట్రోద్యోగుల నిర్ణయం

హైదరాబాద్, జన 29

పేకమిటీ నివేదికను అమలు పరుచుటతోపాటు ఇంటి అద్దె అలవెన్సును ప్రభుత్వం మంజూరు చేయకపోతే మంత్రుల ఇళ్ల ముందుండే పుట్‌పాత్‌ల మీదనే రాత్రిళ్లు గడపడానికి ఉభయనగరాల్లోని నాల్గవ తరగతి ఉద్యోగులు నిర్ణయించారు.

రాష్ట్ర పే కమిటీ నివేదికను పరిశీలించేందుకు ప్రభాపగిర్జి కోఠీలో 25, 26 తేదీల్లో జరిగిన నాల్గో తరగతి ఉద్యోగుల జనరల్ కౌన్సిల్ సమావేశంలో యీనిర్ణయం గైకొనబడింది.

పేకమిటీ సిఫార్సులపట్ల అసంతృప్తి వెల్లడిజేస్తూనివేదికనుపునరాలోచించాల్సిందిగా యీసమావేశంలో కోరారు. ప్రస్తుతం చేసిన హెచ్చింపు ఐదేళ్ల పైబడి సర్వీసున్నవారికి మాత్రమే వర్తిస్తుందనీ అదీకాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులమధ్య వ్యత్యాసము తొలగింపబడలేదనీ చేసిన హెచ్చింపు కూడా ధరలపెరుగుదలకు సరిపోయేది కాదనీ యీ సమావేశంలో అభిప్రాయాలు వెల్లడించబడ్డాయి. నగర భత్యం, గృహభత్యం ఇవ్వాలనీ ఇంక్రిమెంట్లు రు, 1 నుండి 2 కు పెంచాలనీ వెయిటేజి ప్రతిఐదేళ్ళకుకాక మూడేళ్ళకు ఇవ్వాలనీ యీ సమావేశంలో కోరారు. అసలే 8–9 గంటలుపనిచేయవలసి వస్తున్న నాల్గోతరగతి ఉద్యోగులకు కూడా మరో గంట పనికాలము హెచ్చించడంపట్ల నిరసన వెల్లడించబడింది. అపెండర్లు అని తమ వర్గము ఉద్యోగుల్ని పిలువాలని అన్ని ఆఫీసులకూ ఉత్తర్వు లివ్వాల్సిందిగా కోరబడింది. ప్రభుత్వం తమ డిమాండ్లు అంగీకరించనిపక్షంలో పేకమిటీ సిఫార్సుల్ని పరిశీలించేందుకు ఒక ఉన్నతాధికార కమిషన్ ఏర్పాటుచేయబడాలని కూడా తీర్మానించారు.

బొరంగాబాదుకు ప్రిన్స్ ఫిలిప్ ప్రయాణం

స్వయంగానే విమాన చోదన

బొంబాయి, జన 29

డ్యూక్ ఆఫ్ ఎడింబరో ప్రిన్స్ ఫిలిప్ యీ మధ్యాహ్నం ప్రత్యేక హెరాన్ విమానంలో బౌరంగాబాద్ వెళ్ళారు. ఫిలిప్ రాకుమారుడే స్వయంగా విమానాన్ని నడిపారు. బొంబాయి కార్మిక మంత్రి శ్రీ కాలి

పరిస్థితి నేడు ప్రకటింపబడిన వ్యాపార ఒప్పందం ప్రకారం 16 మిలియన్ డాలర్ల వరకు తగ్గుముఖం పట్టింది. మాస్కోలో యుగోస్లావ్ తిరోగమన వాదంపై రేగుతున్న విమర్శకు ఇది ఫలితాంశం అనుకుంటున్నారు.

పార్టీ కాంగ్రెసులో రష్యాప్రధాని క్రుశ్చేవ్ యుగోస్లావియాను విమర్శించిన తరువాత 24 గంటలకు యీ ఒప్పందంమీద నిన్న మాస్కోలో సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందానికి కొంత సంప్రదింపులు కష్టమయ్యాయట. రష్యా ఎంతపట్టుదలతో ఉన్నాయి గోస్లావియా యీ మధ్యనే పోలెండు, బల్గేరియా, హంగెరీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. చైనా, రుమేనియా, జకోస్లావేకియాలతో సంప్రదింపులు సాగుతున్నాయి.

.....

ఫిబ్రవరి 1 న 'డి-డే'

హైదరాబాద్, జనవరి 29

ఆంధ్రప్రదేశ్ యన్.జి.ఓ సంఘం, ఆంధ్ర ప్రదేశ్ సెక్రెటేరియటు సంఘము, హైదరాబాదు యన్. జి. ఓ.ల సెంట్రల్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్ యూనియన్‌ల సమష్టి ఆధ్వర్యమున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా పేకమిటీ సిఫారసులపట్ల పాతికూల్యము తెలుపుచూ ఊరేగింపులు, ప్రదర్శనములు సభలు 1 ఫిబ్రవరినాడు జరుగును. హైదరాబాదు, సికిందరాబాదు నగరముల బహిరంగ సభ ఫిబ్రవరి 1 సాయింత్రము 5-30 గంటలకు ప్రకాశగిర్జి కోఠిలో జరుగును. ఇందు శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ, శ్రీ ఎయస్. మహదేవ్ సింగ్, ప్రొఫెసర్ యస్. కేశవ అయ్యంగార్, శ్రీ రావి నారాయణ రెడ్డి, ఎం. ఎల్. ఏ; శ్రీ బారిస్టర్ అశావుల్ రహమాన్, యం. ఎల్. సి. శ్రీ గోపాలరావు ఎక్బోటే, ఎం. ఎల్. ఏ; శ్రీ కాళోజి నారాయణ రావు, యం. యల్. సి; శ్రీ కె. మనోహర రావు యం. యల్. సి. ప్రభృతులు పాల్గొందురు.

రష్యా- యుగోస్లావ్ వ్యాపార సంబంధాలు

కొత్త ఒప్పందం ప్రకారం తగ్గుముఖం పట్టిన పరిస్థితి

బెల్‌గ్రేడ్, జన 29

గత మూడేళ్ళ నుండి పెరుగుతూ వచ్చిన యుగోస్లావ్–రష్యా వ్యాపార

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1959 ఫిబ్రవరి 10 వ తేదీవరకు.

ప్రకటన

మహాత్మాగాంధి వర్ధంతి సందర్భమున

నేడు ప్రదర్శనము మూసివేయబడును.

ఆయనది గౌరవింప దగిన జీవితం

శ్రీ తాపీ ధర్మారావు సన్మానసభలో శ్రీ కృష్ణశాస్త్రి ప్రసంగం

హైదరాబాద్, జన 29

సైఫాబాద్ సైన్సు కళాశాల తెలుగు పారస్పరతసమితి వార్షికోత్సవమును పురస్కరించుకొని శ్రీ తాపీ ధర్మారావు సన్మానసభ ఏర్పాటుచేయబడింది. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి స్వాగత వచనాలు పలికారు. శ్రీ యస్. రఘురామారావు నివేదిక చదివాడు

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రసంగిస్తూ "ధర్మారావుగారికి నాకు గల పరిచయము చాలా ఏళ్లనుండి. నేను వారిని అన్నా అనిపిలుస్తాను. వారి విధానము, వారుచూపినబాట విశిష్టమయినవి. వారు అన్నివిధాల గొప్పవారు ఆయనది గౌరవింపదగిన జీవితము" అన్నారు. తాపీవృద్ధికి రావడానికి కారణం "శ్రీ ధర్మారావు" నాలేనని శ్రీ లోయి భీమన్న నుడివారు. తరువాత శ్రీ తాపీ ధర్మారావు మాట్లాడుతూ శాస్త్రీయమైన పఠనలో మునిగివచ్చిన మాటలో సులువుగా అర్థమయ్యేట్టుగా శాస్త్రీయ వ్యాసాలు, కథలు ఎన్నిరాసినా మంచిదని చెప్పారు. శ్రీ పి- వెనర్జి గీతావళి పాడారు.

అధ్యక్షుడు శ్రీ జి- శ్రీనివాస రెడ్డి స్వాగతవక్తాన్ని చదివారు. "విజయవిలాసం" ప్రబంధానికి శాతాజీ రచించిన అమూల్యమైన వ్యాఖ్యానం ఇంకా వెలుగులోనికి రాలేదు. జీవితపు నిగ్గును తీర్చిపేర్చిన 'రాళ్ళురప్పలు' ఇంకా అసంపూర్ణము అవి తెలుగుభాషామతల్లికి అమూల్యాభరణములు వానిని అర్చించ వలసినదిగా యువతరంవారినిఅర్థించుచున్నది" అని స్వాగత పత్రములో పేర్కొనబడింది. బహుమాన ప్రదానాన్ని శ్రీ ధర్మారావు చేశారు. అల్పాహారవిందుతో సభ ముగిసింది- (ఒ-వి-)

నవ్యసాహితీ సమితి నాటకశాఖ ప్రారంభోత్సవం

రి వెన్యూ మంత్రి శ్రీ వెంకటరావుచే

హైదరాబాద్, జన 29

రచయితలు సృజనాత్మక రచనల ద్వారా సమకాలీన సమస్యలకు పరిష్కార మార్గాలను ప్రబోధించాలని రివెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గత ఆదివారంనాటి సాయంత్రం సరోజినీదేవి హాలులో నవ్యసాహితీ సమితి నాటకశాఖను ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

వివిధ సంస్థల ప్రజాస్వామ్య విధానానుసరణద్వారా భారత దేశంలో ఒక నాటికి వర్గరహిత సమాజం ఏర్పడగలదని శ్రీ వెంకటరావు అన్నారు.

శ్రీ డి. రాజేశ్వరరావు (సమితి నాటకశాఖ కార్యదర్శి) దర్శకత్వాన "దొర" (రచన: సమితి ప్రధానకార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు), "ఆశమపాలి" (రచన: సమితి సభ్యుడు శ్రీ చంద్రమౌళి) నాటికలు, కుమారి రమ నృత్యం ప్రదర్శించబడ్డాయి.

సమితి నాటకశాఖ అధ్యక్షులు డా॥ మారేమండ రామారావునాటకశాఖ ఉద్దేశాల్ని వివరిస్తూ మంత్రి శ్రీ కళా వెంకటరావుకు స్వాగతం పలికారు.

భారతదేశంలో విదేశీ మిషనరీలకు అందిన ధన సహాయం

రెండున్నరేండ్లలో 24 కోట్లు

న్యూఢిల్లీ, జన 29

గడచిన జూన్ నెలతో ఆఖరైన రెండున్నర సంవత్సరాల వ్యవధిలో భారతదేశంలోని క్రైస్తవ మిషనరీలకు విదేశాలనుండి అందిన ధనం దాదాపు 24 కోట్లు ఉన్నట్లు తెలియవచ్చింది.

1956లో అలా లభించిన ధనం 928 లక్షలు, ఆ మరుసటి యేడాది యీ మొత్తం 953 లక్షలైంది. 1958 మొదటి ఆరునెలల్లో అందిన డబ్బు 500 లక్షలదాక ఉంది.

ఈ విదేశీ సహాయంలో అమెరికా నుండి 1840 లక్షలు, స్టెర్లింగ్ ప్రాంతం నుండి 820 లక్షలు, ఇతర దేశాలనుండి 20 లక్షలు చేరినట్లు వివరించబడింది-

1958 జనవరి నాటికి భారతదేశంలో నమోదైన విదేశీ మిషనరీల సంఖ్య 4944. ఈ సంఖ్య క్రమంగా 1956 నుండి తగ్గుతూ వచ్చింది-

మహాత్మాగాంధీజీ పుణ్యతిథి

సందర్భంగా కృష్ణదేవరాయాంధ్ర గానాలయం [సుల్తాన్ బజార్]లో సాయంత్రం 5 గంటలకు ప్రార్థన సభ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు అధ్యక్షతన జరుగును- శ్రీ గోపాల్ రావు ఎక్బోటే ప్రసంగిస్తారు-

విళంబి సం॥ పుష్య॥ కృష్ణ॥ షష్ఠి
వ 3-34 చిత్త వె 6 30
వ 2-21 మొ: 8-52 వరకు
గాంధీ నిర్యాణ దినము.
(శాలివాహన శకము: 10-11-1880)
1959 జనవరి 30 శుక్రవారము.

పునాదిలేని భేదములు

"నైతికమూల్యములకు వలె ఆర్థిక క్షేత్రమునందును శ్రమయొక్క మూల్యము సమానముగా నుండవలెను. కాని నేడు దీనికి అడుగడుగున వ్యతిరేకత కనుపించుచున్నది. నేడు శారీరక శ్రమకంటె బౌద్ధిక శ్రమకు ఎక్కువ భృతి యివ్వబడు చున్నది. దాని ప్రతిష్ఠగూడ అత్యధికముగానే యున్నది. కాని యిట్టి భేదములు పునాది లేనివని చెప్పవచ్చును."

--- వినోబా.

గోల్కొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 30

శుక్రవారము

విధానము

కొంతకాలముక్రింద భారత ప్రభుత్వము ఆయుర్వేద వైద్య విధానానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి తగు సూచనలు గావించుకొరకు ఒక సంఘమును నియమించి యుండెను. ప్రస్తుతము ఆ సంఘము తన నివేదికను భారతప్రభుత్వ ఆరోగ్య శాఖకు సమర్పించినట్లు తెలియుచున్నది. ఈనివేదిక సమగ్రపాఠము ఇంకను పత్రికలలో ప్రకటితము కాలేదు. కాని ఇందులో చేసిన సూచనలను గూర్చి కొన్ని వార్తలు మాత్రము ప్రకటితమైనవి. ఈ నివేదికలో రెండు సూచనలు గావించబడినట్లు తెలియుచున్నది. దేశీయవైద్యముకొరకు ఒక కేంద్ర సంఘమును నెలకొల్పవలెననునది ఇందులో మొదటిసూచన-ఆయుర్వేదములో పరిశోధనను ప్రోత్సహించుట కొరకు మరొక కేంద్ర సంఘమును స్థాపించవలె ననునది రెండవసూచన; ఈ రెండు సూచనలుకూడ మిక్కిలి ఉపయుక్తమైనవి.

ఆయుర్వేదవిజ్ఞానము సమస్త భారత దేశానికి సంబంధించినది. భారతదేశ ఐక్యతకు చిహ్నమైన విజ్ఞానములో ఆయుర్వేద మును ప్రత్యేకముగా పేర్కొనవలసియున్నది. ఈ నాడు ఆయుర్వేదముయొక్క అభివృద్ధి సమస్త భారత స్థాయిలో జరుగవలసియున్నది వివిధ ప్రాంతాలలోని ఆయుర్వేద వైద్యుల అనుభవము సమీకరించబడి, ఆయుర్వేదవ్యాప్తికి ఉపయోగము కావలసియున్నది.

అనేక శతాబ్దాల నుండి ఆయుర్వేదములో పరిశోధన స్తంభించిపోయినది. శాస్త్రీయముగా యీ వైద్య విధానము యొక్క అభ్యాసము, జరుగుట చాలతక్కువగానున్నది. ఆయుర్వేద విజ్ఞానానికి సంబంధించిన ఉత్తమ గ్రంథాలు, ప్రామాణికమైన గ్రంథాలు, వైద్యులకు అందుబాటులో నున్నట్లు కానరాము. అనేక సందర్భాలలో గ్రంథవిజ్ఞానములేనివారు పరంపరా గతమైన సాంప్రదాయము ప్రకారము యీ వైద్య విధానమును అవలంబించుచున్నారు. ఇందువలన చాల హాని కలుగుచున్నది. ఏ విజ్ఞానముకైనను నిరంతర పరిశోధన మిక్కిలి అవసరము. ఈ పరిశోధన అవకాశము కొన్ని శతాబ్దాల నుండి ఆయుర్వేదమునకు లభించ లేదని చెప్పవచ్చును. ఇటువంటి పరిస్థితులలో, ప్రస్తుతము, తిరిగి, యీ వైద్య విధానమును పునరుద్ధరించు ప్రయత్నాలు జరుగుచున్నప్పుడు పరిశోధనను ప్రోత్సహించుటకొరకు ప్రత్యేక శ్రద్ధను వహించవలసిన అవసరము ఎంతయోకలదు.

ఈ నాడు మన దేశములో చికిత్సా సౌకర్యాలలోటు మిక్కిలిగా నున్నది. సకాలములో చికిత్స జరుగనందువలన ప్రాణాపాయము కలుగుచున్న నిదర్శనాలను కూడ ఎన్నింటినైనను చూపించవచ్చును. అలోపతి వైద్యులుచేయు చికిత్స, మన దేశమువంటి పేదదేశములో సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేదనికూడచెప్పవలసియున్నది. ఇంజక్షన్‌లఖర్చు నుఅపరేషన్‌ల ఖర్చును, రక్తాది పరీక్షల ఖర్చును భరించగలవారి సంఖ్యచాల తక్కువగా నున్న దన్నదసత్యము అందరికినితెలిసియేయున్నది. కావున ప్రజాసామాన్యమునకు అందుబాటులో నుండి సమస్త జనులకు ఉపయుక్తమైన వైద్య విధానము ఆయుర్వేద వైద్యవిధానమేనని నిస్సందేహముగా చెప్పవచ్చును కాని శాస్త్రజ్ఞానములేనివైద్యులవలన యీ విధానము ఉపయోగానికి బదులుగా హాని కలుగజేయు చున్నది, అనేక శతాబ్దాల నుండి యీ రంగములో పరిశోధన స్తంభించిపోయినందువలన, ఆధునిక కాలానుగుణమైనఅభివృద్ధిఇందులోకానరాదు. ఈరెండు లోపాలను సరిదిద్దవలసి యుండును. కేంద్రప్రభుత్వము నియమించిన కమిటిసూచనలను యీ దృక్పథముతో పరిశీలించి, ఉచిత నిర్ణయాలు తీసికొనవలసి యుండును.

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ రాజీనామా వ్యవహారం

పాట్నా, జన 29

కేంద్రాహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా ప్రధాని నెహ్రూను ఒత్తిడిచేసినట్లు కొన్ని పత్రికల్లో ప్రచురింపబడిన వార్త సత్యదూరమని తెలియవచ్చింది.

నిన్న నిక్కడ శ్రీ జైన్ విలేఖరులతో ముచ్చటిస్తూ ఆ వార్త విషయమే తనకు తెలియదన్నారు.

భద్రాద్రి రామాలయానికి జెకోస్లావేకియా కాన్సుల్ జనరల్ రాక

భద్రాచలం, జన 29

జెకోస్లావేకియా కాన్సుల్ జనరల్ జాన్ సుచెనక్ భార్యా సమేతంగా యీ నెల 25వ భద్రాద్రి శ్రీరామాలయాన్ని సందర్శించి శ్రీ రామ సందర్శనము చేసుకున్నారు. దేవాలయ ట్రస్టీ శ్రీ తిరుపతి రావు వారికి స్వాగత మిచ్చారు. తానీషా- రామదాసుల కథను ఆయన చెప్పగా జాన్ సుచెనక్ దంపతులు శ్రద్ధతోవిన్నారు.

గాంధీజీ - ఆయన విశిష్టత

శ్రీ 'రామానుజ' బి. ఏ.

ఆకాశంబున నుండి శంభుని
శిరం బందుండి శీతాద్రి సు
ల్లోకంబైన హిమాద్రినుండి
భువి భూలోకంబు నందుండి య
స్తోకాంభోధి బయోధినుండి
పవనాంధోలోకముం జేరెగం
గా కూలం కష పెక్కు భంగులు
వివేక భ్రష్ట సంపాతముల్॥

పరమపావని గంగానది ఒకగొప్పయింటి ఆడపడుచే కాని తుదకు పాతాళమునకుపోవలసివచ్చినది. శ్రీ మహావిష్ణు పాదసరసీ రుహముల యందు పుట్టి అక్కడినుండి తరలి శంభుని శిరమును పావనముచేసినదై హిమాలయమునుండి చివరకు సముద్రమునకఱకు అంతటితోఆగక అధోలోకానికి పోవలసివచ్చెను. అటులనే మానవుడుకూడా తనయొక్క పూర్వస్థితినుండి యేమాత్రము కదలినను, తొలగినను, గంగ మాదిరిగా అనేక దుష్టనష్టములకు గురికావలసివచ్చును, అని భర్తృహరి సుభాషితము. ఆ మహానుభావుడు ఒక ముఖ్యమైన విషయమును మరచిపోయినట్లున్నాడు. నిజముగానే ఆమె విష్ణుపదభ్రష్టయే. కాని ఆమె స్వరూపము అదేనా? లేక మరియేదైనా కలదా? అది మనమాలోచింతము.

యథార్థముగా గంగాదేవి క్రిందకు బడిన దేవతయే. కాని అనేక వేలమంది ఆమెను దర్శించి తరించుచున్నారే? ఎందుకని? ఏ మహానుభావుని చరణ ద్వంద్వములైన అహర్నిశము సతతము చింతనామృత పానమత్తచిత్తవృత్తులై, తైలధారాపాతముగా అనేక ఋషులు అనేక కష్టములబడి సంపాదించుకుంటున్నారో, అట్టి అఖిలహేయ ప్రత్యనీకమైనటువంటి మరియు స్వేతర సమస్తవస్తు విలక్షణానంత జ్ఞానానంద స్వరూపమైన పరబ్రహ్మము దగ్గరకే బహుభ్రష్టులను తన్నాశ్రయించిన వారినందరిని ఏకోన్ముఖముగా సాగనంపుతున్నదే ఇది ఏమి ఈమె మాహాత్మ్యము విష్ణుపాద భ్రష్టయే! అయినను అందరిని పశుపక్ష్యాది కీటకముల పర్యంతము ఆమెను దర్శించి నంతమాత్రముననే తన పుట్టినింట దిగబెట్టి వస్తున్నదే! ఈ మహాశక్తి యొక్క స్వస్వరూపము అన్యసామాన్యము! ఎవరికిని ఊహ[illegible] శాదు.

అటులనే మహానుభావులు [illegible] పతితులు అయినప్పటికిని వారి [illegible] ద్యుక్కులు ఎవరిమీద కటాక్షింపబడుతున్నవో, వారందరు సమూలముగా తరించుచున్నారు గదా! వీరి మాహాత్మ్యము ఎవరు తెలిసికొనగలరు. వీరి జీవితములు స్వచ్ఛ గంగా భువిపై పాకి పావనములైన వారి మహిమలచే ప్రపంచమును ఉద్ధరించుటకు వీరే శాచుకొని కూర్చున్నారే! వీరి స్వార్థరాహిత్యపరాయణత్వము త్యాగశీలతవేనోళ్ళ పొగడబడుచున్నవి.

మహాత్ముడు అంటేనేచాలు గాంధీగారా అని ప్రతి మానవుడు అనుకుంటాడు. ఈ యుగంలో ఆయన్ని మించిన కర్మయోగి, జ్ఞాని మరెవరు? సాటియైన వారుకూడా ఎవరైనా కలరా? గాంధీ మహాత్ముడుకూడా గంగానదివలె హఠాత్తుగా భూలోకమునబడిన దేవతా పురుషుడా అనిపిస్తుంది. ఈయన జీవితమొక అనన్యసామాన్యఘటన. స్వతంత్రముగానే జన్మించాడు. కాని ఒక భ్రష్టమైనదేశములో జానిసగా వుండాల్సి వచ్చింది. అట్టి దేశమునకు పై గంగానదివలెనే తన జీవితమును ధారపోసి స్వాతంత్ర్యాన్ని స్థాపించి తన రూపాన్ని చాలించాడీ మహానుభావుడు. ఇటువంటి పాత్రను అభినయించినవారు ఎవరైనా కలరా అని ఒక్కసారి మనము ఆలోచిస్తే మహాభారతములోని భీష్ముడు గోచరిస్తాడు. భీష్ముడు శాపకారణంగా భూలోకమున ఆవిర్భవించాడు. భరతవంశానికి పునాది వేశాడు. కురుపాండవులిద్దరినికూడా చిన్నప్పటినుండి పెంచి పెద్దచేసి విలువిద్యనేర్పాడు. తుదకు మహాభారత యుద్ధరంగములో పదిరోజులు అతిఘోరముగా యోధాను యోధులను భూదేవికి బలిగా సమర్పించాడు. భీష్ముడుకూడా గంగానదివలెనే స్వర్గలోక పతితుడు. ఋతియవీరుడు. అయినను మహాభారత కథ అంతా అతని వలననే మనకుపరిచయం కాగలిగింది. భీష్ముడులేనిదే భారతములేదు, కృష్ణునియొక్క పాత్రకు కూడా ప్రాముఖ్యం ఉండదు. భరతవంశాన్ని సృష్టించి, ధర్మముజయించిన తరువాత తన దేహమును చాలించాడు- ఏమి ఒక శాపగ్రస్తుడు ఇంత ఘనకార్యము చేయగల్గుతాడా? అని సందేహము కలుగవచ్చు కాని మహానుభావుల యొక్క జన్మములు అర్థరహితములు కావు. కారణము కలిగియే జన్మిస్తారు, కార్యము ముగియగనే వెళ్ళిపోతారు. (గీతయందలి, శ్లోకం॥ "యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత") ఈ మహానుభావులిలోవున్న దైవభక్తి, ప్రభుభక్తి, రాజకీయ చతురత, యుద్ధ కౌశలము, అకుంఠిత బ్రహ్మచర్యము, దాతృత్వము మొదలగునవి అనేక గుణాలు గాంధీమహాత్మునిలోకూడా మనకగుపడుతాయి- ఆ యుగంలో భరతవంశమును పెంచినట్లుగా, ఈ నవీన భారత దేశమునుకూడా ఉద్ధరించుటకు మరల ఆయనయే గాంధీగారి స్వరూపంలో అవతరించాడా? అనునట్లుగా ఇద్దరు ఒకరినొకరు పోలియున్నారు. వీరిద్దరు కూడా అధర్మమును ఖండించినవారే కాని భీష్ముడు దుర్యోధనునివైపు యుద్ధం చేయవలసి వచ్చినది. కాని గాంధీజీ బాహాటంగా ఖండించివేశాడు. అసత్యము, హింస అని తోచినపుడు పరిపూర్ణమైన సిద్ధాంతములను తాను అనుసరించడమేగాక అందరిని అదే త్రోవలో నడిపించినాడు. ఇక బ్రహ్మచర్య వ్రతములోచూస్తే ఒకరినొకరు మించిపోయినారు, తండ్రికోసం భీష్ముడైతే, దేశంకోసం గాంధీగారు తమ భార్యను త్యాగం చేశారు. వివేకానందుడు నుడివినట్లుగా "గ్రేట్ థింగ్స్ కెన్ బిడన్ బై గ్రేట్ శాక్రిఫైసెస్ ఓన్లీ" గాంధీమహాత్ముడు సర్వసంగ పరిత్యాగం చేశాడు. బుద్ధుడు అన్నట్లుగా "స్వార్థము అన్ని దురాశలకు మూలము" కావున జానినుండి దూరముగావుండే మానవుడుఎంతటివైనా దిగ్విజయంగా చేయగలడు. అందువలనే పరిపూర్ణంగా త్యజించివేశాడు మహాత్ముడు- దైవభక్తిలో కూడా ఇద్దరుఒకటే. కృష్ణుడు ఎటువైపుంటే అటువైపే జయముతప్పదని యుధిష్ఠిరుడు కాక ము న్నే భీష్ముడు దుర్యోధనునికి చెప్పాడు. గాంధీగారు "రామనామము"ను తనవైపు ఉంచుకొని పోట్లాడి. శత్రుసంహరణ ఉదారతను కనబరచాడు. తుదకు ప్రాణాలతోసహా శత్రువుజాలను సమూలంగా అధికారంతోసహా భద్రంగా వారిదేశానికి పంపించి వేశాడు.

ఈతనిలో సమభావము కూడా ఎన్నతగినదే భీష్ముని మరణానికి కురుపాండవులు ఏ విధంగా విలపించారో అటులనే గాంధీగారి మరణమునకు ఇటు ప్రాచ్యులు అటు పాశ్చాత్యులు ఏకకంఠంగా విలపించారు. ద్వాపరయుగంలో భారతకర్త భీష్ముడు నేటి యుగంలో నవీన భారతకర్త గాంధీ మహాత్ముడు- అతనినికూడ "తాత" అని సంబోధించేవారు. నేడు మన గాంధీగారినికూడా ఆబాలగోపాలము "తాత"అనే పిలుస్తారు. ఈ విధంగా ఇద్దరూ ఒకే దారంలోని "రెండు ముత్యాలు"గా కనిపిస్తారు. ఇద్దరూ తమ తుది ఘడియలలో కృష్ణరామ నామామృతమును సేవించుకుంటూనే మరణాలు పొందినారు.

గాంధీమహాత్ముడొక పరిపూర్ణ కర్మయోగిగా అగుపడతాడు. అతనిని రాహారదీక్ష, సత్యాగ్రహములు, జైలుఅనుభవాలు, లాఠీదెబ్బలు, అన్నీ కూడా మనకు స్ఫురిస్తాయి. ప్రజల కోసం తనశరీరాన్ని బాధపెట్టుకొనేవాడు. గాంధీగారి ఉపవాసం అంటే దేశమంతా సంక్షోభించేది. అందరికీ అశాంతిగానే వుండేది. శరీరాన్నొక పనికివచ్చే వస్తువుగా తయారు చేసి అనుకున్నపుడు దానిని ఆ దారిలో వుంచేవారు. విశ్వామిత్ర, వసిష్ఠాదులు ఎన్నోఏళ్లతరబడి తపస్సు ఒనరించి సంపాదించిన యోగశక్తిని గాంధీగారు ఆచరించిచేసి చూపించాడు. గాంధీమహాత్ముడు ధర్మము, అహింస యనే మార్గముపై నడిచారు. కోరికలు ఎప్పుడయితే పవిత్రంగా వుంటవో వాటికోసమని ఉపయోగించే పద్ధతులుకూడా చాలాపవిత్రంగా వుండాలని అనేవారు నిత్యజీవితంలో మహాత్ముడు ఎన్నో పనులను చిరునవ్వుతో చేసేవారు. బుద్ధుని అవతారం మాదిరిగా శాంతి అహింసలకు చాలా ప్రాముఖ్యమునిచ్చారు. అందువలననే ఆత్మనిగ్రహము, శరీర వినియోగము పరమయోగికి లభించినట్లుగా లభించినవి మహాత్మునికి అంతేకాకుండా గాంధీజీ మొండిపట్టుపట్టేవాడుకాదు. తాను అనుకున్న ధ్యేయమునకు చేరటానికి ఎన్నో మార్గాలు వెతికేవాడు. కావున కార్యాచరణములో అన్నిచోట్లా దిగ్విజయము లభించినది.

ఈ విధంగా ఈ మహానుభావుని చరిత్రలో వెతికిన కొద్దీ అమూల్యమైనటువంటి రత్నాలెన్నో అగుపడుతవి. ఈతని జీవితమొక మహాసాగరము. గాంధీగారి జీవితములో రెండు సమస్యలు అడ్డుతగిలాయి. ఒకటి దేశవిముక్తి మరియు రెండవది, అతి ముఖ్యమైనది సమాజ ఉద్ధరణ. దేశవిముక్తికొరకు సంఘములోని దురాచారములను బాగుచేయవలసివచ్చింది. ఒకవైపు అస్పృశ్యతా నివారణ రెండవవైపు దేశవిముక్తి కొరకు సత్యాగ్రహములు చేశారు ఈ విధంగా మహాత్ముడు రెండుచేతులా సారథిలాగా మనదేశపు రథమును విజయస్వరాజ్య క్షేత్రములోనికి తీసికొనిరావల్సి వచ్చింది. అందువలననే మహాత్ముడు భారతదేశపు పరిస్థితిని చూచి ఉద్ధరించటానికి క్రిందకు బడిన దేవతా పురుషుడా అని ప్రతి మానవుడు చింతించక తప్పదు.

ఇంతకు ఏతావతా విషయమేమనగా. స్వచ్ఛమైన గంగా ఝరివలెనే గాంధీగారి జీవితము సాగినది. ఏ మహానుభావుడో క్రిందకుబడి భీష్ముని మాదిరిగా నవ మహాభారత చరిత్రను పునఃసృష్టిగావించాడా అని అనిపిస్తుంది. యెన్నియో శాల్వలు, కల్మషసహితలు, పాపులు మరియు నానావికార స్వరూపాలువచ్చి గంగానదిలో కలుస్తు ఉంటాయి. వాటినన్నింటిని గూడా సమభావనతోనే గ్రహించి అన్నింటిని స్వచ్ఛ మొనరించి తనలో కలుపుకుంటున్నది. అటులనే గాంధీ ప్రవాహములోబడి స్వచ్ఛమై, వారి ఆశయముల నన్నింటిని అవగాహన చేసికొనిన నాయకులు ఎందరో మన కగుపడుతారు. ప్రవాహంలోనికి వచ్చి కల్మషమును జాళనచేసికొంటే, అతనిచే పరిపూర్తిగా శుచి అయినారు నేటి నాయకులు. గాంధీజీ మార్గము జనులను ప్రశాంతంగా ఆకర్షించింది. అందరినీ తన స్వచ్ఛమైన ఆశయాలనెడి నీటితుంపరలచే పరమపావన మొనరించాడు. కావున మహాత్ముని జీవితము స్వచ్ఛమైన గంగానదికి ఏ మాత్రము తీసిపోదు.

వివేకానందుడు "షల్ ఇండియా డై? దెన్ ఫ్రం ది వరల్డు ఆల్ స్పిరిట్యుయాలిటీ విల్ బి ఎక్స్‌టింక్ట్, ఆల్ మోరల్ పెర్ఫెక్షన్ విల్ బి ఎక్స్‌టింక్ట్"అనినుడివినాడు. ఈమాట సత్యవచనము లాగనే అగుపిస్తుంది. కాని యెడల దేశమున యింతమంది మహానుభావులు ఏకఘాటిగా దేశోద్ధరణమునకు నలుమూలల ప్రతి అనురగ మయములో జన్మించారు. ఒకవేళ యిది జరగక పోయినట్లయితే వివేకానందుడి మాట పూర్తిగా తప్పు అనవచ్చు. గ్రీకు, రోమన్ దేశాలు ఒకప్పుడు మన దేశముతో సాటిగా వుండేవి. కాని కొన్ని సంవత్సరముల క్రిందటే అవి అంతరించినవి కాని భారత దేశపు అరదాన్ని జన్మజన్మాంతరములనుండికూడా ఎందరో మహాపురుషులు శంకర, రామానుజ, మధ్వాదులమొదలుకొని గాంధీజీ, వినోబాభావే వరకు నడుపుతూనే వున్నారు. ఈదేశములోజన్మించినమనము ఎంతో అదృష్టవంతులము, భారత దేశపు ధన్యత అనన్య సామాన్యము.

శ్రీ కె.వి. రమణయ్య నాయుడు కాలధర్మం

రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు సభ్యుడు

మచిలీపట్నం, జనవరి 29

బందరు నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయిన కాంగ్రెసు సభ్యుడు ప్రముఖ నాయకుడు శ్రీ కొల్లిపర వెంకటరమణయ్యనాయుడు గత రాత్రి తన గృహంలో 70వ యేట అకస్మాత్తుగా హృద్రోగంవల్ల మరణించారు.

శ్రీ కె. వి- రమణయ్యనాయుడు మున్సిపల్ చైర్మన్‌గా తాలూకా బోర్డు అధ్యక్షుడుగా, కృష్ణాజిల్లా ప్రముఖ సహకారోద్యమ కార్యకర్తగా అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నవ్యక్తి. విద్యారంగంలో కూడా ఆయన ఎంతో సేవ చేశారు.

శ్రీ రమణయ్య నాయుడు మరణంపట్ల సంతాప సూచకంగా ఈవేళ మచిలీపట్నంలోని దుకాణాలు, సినిమాలూ అన్నీమూసివేయ బడ్డాయి. వేలాది అధికార అనధికార ప్రముఖులు, అభిమానులు ఆయన అంత్యక్రియలలో నేడు పాల్గొన్నారు.

శ్రీ రమణయ్య నాయుడుకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి శ్రీ రమణయ్య నాయుడు మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ ఒక ప్రకటన చేశారు.

జంట నగరాల్లో రిపబ్లిక్ సభలు

ఇది రాజకీయ ఉగాదిఅని ప్రముఖుల ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 29

(హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల్లో నలుమూలలా జరిగిన రిపబ్లిక్ దినోత్సవపు వేడుకలుసభలనుగురించి మాకు చేరినవార్తలను సంక్షిప్తంగా యీ దిగువ ఇస్తున్నాం. --సం.

అభ్యుదయ యువక సమితి (ముషీరాబాద్) ఆధ్వర్యాన పతాకారోహణము శ్రీటి. వెంకటామయ్యతోషీచే జరిగినది. 'రిపబ్లిక్ డే'ప్రాముఖ్యమును వివరిస్తూ శ్రీ ఎ. హన్మంత్‌రావు ఇంగ్లీషులో. శ్రీ జహూరుల్ హసన్ ఉర్దూలో ఉపన్యసించారు. ఉపన్యాసాల పోటీ "దేశాభివృద్ధికి యువకసంఘాల ఆవశ్యకత" అనువిషయంపై నిర్వహింపబడి ప్రథములుగా శ్రీ కె యాదవరెడ్డి ద్వితీయులుగా శ్రీ యమ్- వి- బ్రహ్మచారి బహుమతులు పొందారు.

మహారాజ్ గంజ్ ఈశ్వరానంద బాలికాపాఠశాల ఆవరణలో రాజశ్రీ సాహిత్యకళా పీఠం రాజేశ్వర గ్రంథాలయముల వ్యవస్థాపకులు శ్రీ యం. రాజేశ్వరాచార్యులచే త్రివర్ణపతాకం ఎగురవేయబడింది- పాఠశాల అభివృద్ధికై కార్యవర్గము, కార్యకర్తలు సర్వేరామ కృష్ణశేసి త్వరలో ఉన్నత పాఠశాలగా రూపొందించవలెనని ఆయనఆశించారు-శ్రీ జగన్నాథదాస్ కూడా ప్రసంగించారు-కుమారి శోభ, కుమారి అమృత భరతనాట్యము చేశారు- పాఠశాల ఉపాధ్యక్షులు శ్రీ గౌరిశెట్టివన్నయ్యగుప్తమిశాయి సోషల్ సర్వీస్‌వారో సంగిన వస్త్రములమహరిజన బాల బాలికలకు ఒసంగిరి- కార్యదర్శి శ్రీ ఎన్- కుమారస్వామి ధన్యవాదము లర్పించారు-

నారాయణగూడా బాలికల బహుకార్థ సాధక ఉన్నతపాఠశాలలో కార్మిక సంక్షేమశాఖామాత్యులు శ్రీ సంజీవయ్య అధ్యక్షతన సంజీవయ్య పతి జండాను ఎగురవేశారు-ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కస్తూరి ప్రసాదు పరిచయ వాక్యములు పలికారు- ఉపాధ్యాయినీ సంఘ కార్యదర్శిని శ్రీమతిభారత రత్నాకరాంబ వందన సమర్పణ కావించారు-అల్పాహార విందు, మిఠాయి పంపకం జరిగినవి-

ఖైరతాబాదు హరిజనసేవా సంఘమువారి జండావందన కార్యక్రమము శ్రీ కె- లక్ష్మయ్య అధ్యక్షతన శ్రీ మాన్ బాబులాల్ జరిపారు- ఖైరతాబాదు సంఘ కార్యదర్శి శ్రీ ఎం- నరసిమ్మ ఉపన్యసించారు-

జ్యోతిర్వేద సంపత్‌వారు మైలారుగడ్డలో కోశాధిపతి శ్రీ డి.వి. దీక్షితులు గృహావరణమందు చి॥ లక్ష్మి, చి॥ సావిత్రి వందేమాతర గీతమును పాడుచుండగా పతాకవందనము జరిపారు. శ్రీ ఎ.వి. కృష్ణారావు, శ్రీమతి యం. శేషమ్మ, శ్రీ బి మాధవశర్మ ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ వెల్‌ఫేర్ అసోసియేషన్ తరపున చిక్కడపల్లిలో బహిరంగసభ జరిపింపబడెను. సంఘ జనరల్ సెక్రటరి ప్రొఫెసర్, సి ఏ. ఆదాము జండావందనం చేశారు.

ఆంధ్రయువతి మండలి (బర్జ్‌పుర) ఆధ్వర్యాన శ్రీమతి రంగమ్మ ఓబుల్ రెడ్డి స్వాగతం చెప్పగా మండలి అధ్యక్షురాలగు శ్రీమతి నీలం నాగరత్నమ్మ సంజీవరెడ్డిగారు పతాకం ఎగురవేశారు. శ్రీమతి వై.సీతాకుమారి ఈనాటి విశేషాలను వివరపరచారు. "శిశువిహార్" బాలబాలికలు జాతీయగీతం పాడారు. వినోద ప్రదర్శనములు జరుపబడినవి విమ్మట మండలి సహాయకార్యదర్శిని శ్రీమతి ఆవుల జయప్రదా సాంబశివరావు వందన సమర్పణము చేశారు.

కేసరి యువజన సంఘము (ముషీరాబాద్) ప్రథమ వార్షికోత్సవము జనవరి 28వ తేదీన జరిగినది ఉదయం శ్రీ రామయ్య జ్యోషిచే పతాకవందనం పిల్లలకు మిఠాయి పంపకం జరిగినవి రాత్రి చౌచౌ వేషధారణ ప్రదర్శన పాటకచేరీ జరిగాయి. కార్యదర్శి శ్రీ గాడిపెల్లి నత్యనారాయణ సంఘ పరిస్థితులను వివరించివారు.

ఖైరతాబాద్ దళిత జాతీయ సంఘం ([బాంచి ఎఫ్. వార్డు) ఆధ్వర్యాన ప్రభాతఫేరీ అనంతరం శ్రీ ఎస్-ఆర్- బాబయ్యచే పతాకారోహణ జరుపబడినది- శ్రీ చంద్రశేఖర్ రెడ్డి [వైస్ ప్రెసిడెంటు మండల కాంగ్రెసు] అధ్యక్షతన డి- యాదవరావు [మునిసిపల్ కౌన్సిలర్], శ్రీ భక్తార్ సింగు, శ్రీ నరసింగరావు [పిటిదళిత జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి], సి- నారాయణ [దళితజాతీయసంఘం అధ్యక్షుడు ఖైరతాబాద్] మాట్లాడారు- ఆటలపోటీలు, బహుమతి ప్రదానం, రాత్రికి నాటకం కమ్యూనిటీ హాల్లో జరిగినవి- తేనీటి విందు మిఠాయి పంపకంకూడా నిర్వహించబడ్డాయి.

హరిజన నవయువక సేవక మండల్ [దారుల్ షఫా జామ్‌బాగ్] వారు శ్రీ

పసందైన 12 వ వారం

జయంతీ వారి

పెళ్లినాటి ప్రమాణాలు

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి.

రీగల్ - ఖైరతాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-0 మరియు 9-30 గం॥

రంజిత్ & అశోక్

రాయ్‌చూర్. నిజామాబాద్.

(Cima) నవయుగ రిలీజ్.

అద్భుతమైన రివసంయుక్త వారము

ఉత్తమ వినోద చిత్రము

కె. ఎస్. ఫిల్మ్స్

చల్తీకానామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా,

అశోక్ & మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-15, 9-30 గం॥

(Trupix) విజయ విడుదల.

ఇంపైన 8 వ వారం

[illegible] ఆకర్షణీయ చిత్రము

[illegible]జాత పిక్చర్స్ వారి

[illegible] సుభ హోగి

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచిట్నీస్, జగదీష్‌సేథి,

నిర్మాతదర్శకత్వం: రమేష్‌సైగల్. సంగీతం: ఖయ్యాం.

రాయల్ టాకీస్- హైదరాబాద్.

నేడు 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) శ్రీ పిసి శార్వోరెవన్ విడుదల.

త్వరపడి నేడే చూడండి!

Cecil B DeMille's

THE TEN COMMANDMENTS

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

Cima. ఫోన్: 6555.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శనివారం, జనవరి 31

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిగీతాలు, 7-00 తె-వా 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా. 8-30 బాలానందం చిన్న పిల్లలకార్యక్రమము, రారండోయ్, అన్వ-తాత నాటిక, గాంధీ తాత-పిల్లలు కథ, కొత్త పాట నేర్చుకోండి, మీ పత్రికలు 9-00 త్యాగరాజ ఉత్సవము (తిరువైయారు నుండి రిలే) 10-30 వార్తా సారసమాప్తి.

మ॥ 12-30 విజయవాడ వలె, 1-10 కార్మికులకార్యక్రమము, 1-30 "వారం వారం" మీకు వార్తలు, "కర్మాగారం చూద్దాము" సినిమా పాటలు, 1-30 లలిత్ సంగీత్ (ఎ-8), 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు. 2-10 ఉ-వా. 2-20 బాలవినోదం- పిల్లల కార్యక్రమము, రారండోయ్, జూహూబీచ్‌లో గాంధీతాతతో తాతయ్య ఊహా పరిచయము. "చెప్పండి చూద్దాం" ప్రశ్నావళి, బాలవాణి, మీ ఉత్తరాలు. పిదీ విం చాం" 3-00 ప్రకటింపబడును, 3.30 హైదరాబాద్ బి వలె, 5-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 దూర్ ఘటోత్కచ్ నాటిక (హిందీ), భానుని సంస్కృత నాటకమునకు రేడియో అనుసరణ, 7-30 విజయవాడ నుండి రిలే, 7-40 వార్తా సమీక్ష [ఉర్దూ], 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 8-15 శాస్త్రీయసంగీత్ [భ], 8-30 రేడియో వార్తావాహిని, 8-40 విరామ సంగీతము. 8-45 విజ్ఞాన శాస్త్ర సమీక్ష, 8-55 విరామసంగీతం, 9-00 అం-వా 9-15 ఉ-వా, 9-30 అఖిలభారతసంగీత కార్యక్రమము త్యాగరాజఉత్సవము, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 హైదరాబాద్ ఎ వలె. 10-30 వార్తాసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-00 క్రికెట్ పోటీ ప్రత్యక్ష సమీక్ష, 3-15 విరామ సంగీతము [భ], 3-50 క్రికెట్ ఆట సమీక్ష 5-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? రైతుల కథలు, కుటీర పరిశ్రమలు, నూతులలో చేపలను పెంచేవిధానము ప్రసంగము, గ్రామీణుల పాటలు, పాఠశాలల కథలు, వచ్చేమాసానికి రైతులకు సూచనలు, మార్కెట్ సమీక్ష, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము నిత్యాన్నదాతలు-పంటలు, వ్యవసాయికసాయం చేయండి, 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 లలిత్ సంగీత్ [ఎ-8] ఆర్ బాల సరస్వతి. 7-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఒద్దరుపత్యవాదులు రచన: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి. 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 వార్తాసార విశేషాలు. 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 జి.కె. సుబ్రహ్మణ్యం, 7-45 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రిలే), 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే], 9-00 తిరువైయారు త్యాగరాజ ఉత్సవం [తిరువైయారు నుండి రిలే], 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వనితావాణి కార్యక్రమం వలదురాకృష్ణయ్య, వర్షోత్తర కార్యక్రమము విద్యార్థులు: శ్యామసుందరి పాల్గొనువారు: పాండిచేరి మహా విద్యాలయ విద్యార్థులు-విజయవాడ ఎస్-ఆర్-ఆర్ - సి-వి-ఆర్ - కళాశాల విద్యార్థులు విజయవాడ, నేను చదువుతూన్న పుస్తకాలు వర్తనం గము, మంగళం, 1-00 కార్మికుల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే], 1-30 శాస్త్రీయసంగీత్ [భ], 1-40 వాద్య సంగీతము [భ], 1-50 తె-వా, 2-00 లలిత సంగీతము [భ], 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

8-30 తిరువైయారు త్యాగరాజ ఉత్సవము [తిరుచ్చి నుండి రిలే]

6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సనాతన వ్యక్తులు: దూర్వాసుడు ప్రసంగం నందివాడ చిదంబరం, 7-40 ఫిల్మ్ గీతాలు (భ), 8-00 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి [ఆంగ్లం], 8-15 ప్యార్ కీ కౌవ్ నాటిక [హిందీ] రచన: ఎస్-సి-వరదాచార్యులు, 8-30 రేడియో వార్తావాహిని [ఢిల్లీనుండి రిలే], 8.40 జి.కె. సుబ్రహ్మణ్యం, 9-15 "పాస్యవల్లరి" [హైదరాబాద్ నుండి రిలే] 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము త్యాగరాజ ఉత్సవము, 11-00 వాతావరణ సూచన, వార్తాసార సమాప్తి.

ఆసుపత్రుల స్థానే విద్యాసంస్థలు ఏర్పడాలి

దేశంలో వ్యాధుల నిర్మూలన అంతగా జరగాలని కేంద్రమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఉద్బోధ

రాష్ట్రంలో క్షయ నిరోధ కృషి ప్రశంస

మంగళగిరి, జనవరి 28

క్షయవ్యాధుల లాంటి వ్యాధులు దేశంలో పూర్తిగా అంతరించాలనీ, దాంతోపాటు వాని నివారణకోసం కట్టే ఆస్పత్రులన్నీ తొలగిపోవాలనీ నేను అనుకొంటాను అసలు ఈఆస్పత్రుల ప్రమేయం ఉండరాదు. వాటి స్థానంలో విద్యా సంస్థలు వెలయాలి ప్రభుత్వం ప్రజలు సహకరించి పనిచేస్తే గనుక అగితే సాధించలేని పనులంటూ ఏవీలేవు ప్రభుత్వంనుంచి ధనసాయం కావాలని మేజరు కె ఎన్ రావు (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్) అడిగారు. ఆరోగ్యం వైద్య విషయాల్లో మీకు కావలసిన సహాయం కేంద్రం దగ్గరనుంచి ఎప్పుడూ వస్తుందని వెనుచెబుతున్నాను. మీ టి. బి ఆస్పత్రికి ఇవేవా శుభాకాంక్షలు" అని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ మంగళగిరిలోని టి బి. ఆస్పత్రిలోని పాలనానిర్వహణాశాఖ భవనాలను తెరుస్తూ అన్నారు.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఏ. హాలీమ్ మంత్రికి, డి.ఎం.ఎస్. కు స్వాగత వచనాలు పలుకుతూ, ఈ క్షయరోగ ఆస్పత్రిని అభివృద్ధి చేయటానికి ఎప్పుడూ కృషి జరుగుతుంటుందనీ, దీని నిర్మాణానికి ప్రజలే అత్యధికంగా ధనసాయం చేశారనీ అన్నారు.

విదప డి.ఎం ఎస్. మేజరు కె.ఎన్. రావు ఉపన్యసిస్తూ ఈ క్షయరోగ ఆస్పత్రి నిర్మాణానికి గుంటూరు, కృష్ణా పశ్చిమ గోదావరి క్షయరోగ సంఘాలవారు మొత్తం 4 లక్షలు, విరాళంగా ఇచ్చారనీ, ఇదిగాక కేంద్రం రు. 50 వేలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1 లక్షా 50 వేలు ఇచ్చిన పనీ, ఈ ఆస్పత్రిలో అవరేషను థియేటరుగూడా ఏర్పాటు చేయటంవలన ఇందులో ఇంక అన్ని హంగులు ఉన్నట్లేనని అంటూ, ఈ నిర్మాణానికై ఏర్పడిన కమిటికి ఛెయిర్మన్‌గా ఉండి, అన్ని విధాల నిర్మాణాన్ని జయప్రదంగా నిర్వహించిన రిపైర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ అక్కెన పర్గడ లక్ష్మీనారాయణను ప్రస్తుతించారు.

మన రాష్ట్రంలో 16 టి బి క్లినిక్‌లు గలవనీ, వానిలో ఎనిమిదింటికి కావలసిన సామగ్రి అందజేయబడిందనీ మదనపల్లి క్షయరోగ ఆస్పత్రి పరిశోధన కేంద్రంగా గూడా ఉన్నదనీ, మెడికల్ కాలేజీలలో క్షయరోగాన్ని గూర్చిన చదువులుగూడా చెప్పబడుతున్నవనీ, హైదరాబాదులో టి. బి. ట్రయినింగ్ కేంద్రం ఒకటి ఏర్పాటు కాలోతున్నదనీ, వరంగల్‌లో ఒక క్షయరోగ ఆస్పత్రి రూపొందలోతున్నదనీ మేజర్, కె. ఎన్. రావు అన్నారు.

అనంతరం ఆత్మకూరు మంగళగిరి పంచాయితీలవారు కేంద్ర ఆరోగ్య మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. మంగళగిరిలో మంచినీటి సదుపాయం గలిగించటానికి ఆపంచాయితీకి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లనుంచి కొంత విరాళం ఇప్పించాలనీ, మంగళగిరిలోగల లోకల్ ఫండు ఆస్పత్రికి తగిన సామగ్రిని ఇప్పించవలెనని ఆస్వాగత పత్రంలో కోరడమయినది. పిమ్మట మంత్రి శ్రీ కర్మార్కర్ మాట్లాడుతూ క్షయరోగ నివారణ విషయంలో ఆంధ్రప్రదేశ్ వలె మరి ఇతర రాష్ట్రం అత్యంత శ్రద్ధతీసికొంటున్నట్లు తమకు కనిపించటము లేదని, ప్రశంసించారు.

"వైద్య,ఆరోగ్య కార్యక్రమాలను క్రమంగా సర్వతోముఖంగా అమలు జరపటం అంటే త్రివిధాత్మకమైన కార్యక్రమాన్ని అమలు జరపటం అన్న మాట. ఆ కార్యక్రమంలో మొట్ట మొదటిది: దేశం మొత్తంమీద మలేరియా, కుష్ఠు, క్షయవంటి వ్యాధుల నిర్మూలనకు అవసరమైన చర్యలను తీసికొనటానికి అయా సంబంధమైన ఆస్పత్రులను నిర్మించటం, రెండవది, పెద్ద పెద్ద స్థలాల్లో పెద్ద ఆసుపత్రులను నిర్మించి వానిద్వారా చుట్టు ప్రక్కల గ్రామాలకు వైద్య సదుపాయాలను లభింపచేయటం. మూడవది: ప్రజానీకానికి వైద్య ఆరోగ్యాది విషయాలలో తగిన విజ్ఞానంగల్గించటం ఈ రకమైన త్రివిధాత్మకమైన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు జరుపుతున్నందులకు నే నెంతో సంతోషిస్తున్నాను. అని ఆయన అన్నారు.

విజయవాడలో అన్ని హంగులతో కూడిన ఒకపెద్ద ఆస్పత్రి అవసరం అక్కడ అలాంటిదాన్ని నెలకొల్పాలని అనుకొంటున్నాను అని కూడా ఆయన పేర్కొన్నారు.

అనంతరం టి.బి. ఆస్పత్రి మాపరిశెండెంటు ఆంజనేయులు నాయుడు వందన సమర్పణ చేశారు.

గుంటూరు జనరల్ ఆసుపత్రి విస్తరణ భవనాలకు ప్రారంభోత్సవం

"భావిపౌరులు శాలోయే విద్యార్థులు గురుతర బాధ్యతలను వహించటానికి సంసిద్ధం కావాలి. వారికి ఇష్టం ఉన్నా లేకపోయినా దేశనాయకత్వ భారం వారి భుజస్కంధాలమీదపడుతుంది" అని కేంద్ర వైద్య మంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి భవనంలోని పరిపాలనా నిర్వహణ భవనాలను మెడికల్ వార్డులను తెరుస్తూ అన్నారు. మంత్రివెంట మేజరు కె ఎన్. రావు [డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్] పార్లమెంటు సభ్యులు వచ్చారు-

ప్రథమంలో మేజరు కె ఎన్.రావు మంత్రికి స్వాగత వచనాలు పలికారు. తత్సందర్భంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు కలిగించటం, ఉన్న వైద్యసౌకర్యాలను సాధ్యమైనంత వరకు విస్తృతం చేయటం జనాభా సమస్యను పరిష్కారం చేయటం ప్రజలలో వైద్య ఆరోగ్య విషయాలలో విజ్ఞానం గల్గించటం- ఈ పనులన్నీ నిర్వహించటమే ప్రభుత్వ వైద్య విభాగం ఆశయమనీ. ప్రణాళికాకాలం పూర్తి అయ్యేనాటికి ప్రతి తాలూకా కేంద్రంలోని ఆస్పత్రిలోను 50 మంచాలు, ప్రతిజిల్లా కేంద్రం ఆస్పత్రిలోను 200 మంచాలు ఏర్పాటగుననీ, అంతేకాక ప్రతిజిల్లా కేంద్రంలో పంటి క్లినిక్ ఏర్పడుననీ, ఆంధ్రప్రదేశ్‌లో పంటి సంబంధమైన కళాశాల ఒకటి 1959 జులై నుండి ఆరంభం అగుననీ అన్నారు. రాష్ట్రం మొత్తంమీద జరుగుచున్న, జరుగబోయే వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను మేజరు కె.ఎన్. రావు వివరించారు.

అనంతరం గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, నిర్మాణాలు వానిని గురించిన పూర్తినివేదికను చదివారు.

గుంటూరు జనరల్ ఆస్పత్రి చరిత్ర

1848 లో మొట్టమొదట స్థాపింపబడింది. 1861 నాటికి 4 వేలు ఖర్చుపెట్టి భవనం నిర్మించారు. అప్పుడు 15 మంచాలు ఉండేవి. 1671 లో ఇది పురపాలకసంఘం చేతికి వచ్చింది 1884 నాటికి దీనిలోని మంచాలసంఖ్య 40 వరకు పెరిగింది. 1908 లో సర్ ఆర్థర్ లూలీ కృపవిషయితంగా 8 ఎకరాల 64 సెంట్ల స్థలంలో రు. 1,81,790 ఖర్చుతో 90 మంచాలుగల ఆస్పత్రిగా తయారయింది. 1916 లో ఈ ఆస్పత్రి భవనాలకు పెట్లాడు ప్రభువు శంకుస్థాపనచేశాడు. 1930 లో పానుగల్ రాజా మంత్రిగా ఉండగా ఔటుపేషంట్ల భవనం నిర్మింపబడింది.

1888 లో 100 మంచాలు ఉండే రెండతస్తుల భవనం నిర్మించారు. క్రమముగా మంచాల సంఖ్య 225 వరకు పెరిగింది. 1954 లో 350 మంచాలు ఉండి బోధన వైద్యశాలగా మారింది. ఆ ఏడాదిలోనే ప్రభుత్వం 9 ఎకరాల స్థలం తీసికొని ప్రత్యేకమైన భవన నిర్మాణకార్యక్రమం మొదలుపెట్టింది. వాటిలో 400 మంచాలు ఉండే, 30 ప్రత్యేక వార్డులు, 250 మంది నర్సులు నివసిస్తూ విద్యనేర్చుకొనుటకు పాఠశాల, ఆధునిక పద్ధతిలో శవాలను పెట్టేభవనాలు, చెప్పుకోదగినవి.

1958 లో మంచాల సంఖ్య 600 వరకు పెరిగింది. 1954 లో చికిత్సకు వచ్చువారి సంఖ్య 694. 1958 లో ఇది 1726 వరకు పెరిగింది. ఆస్పత్రిలో ఉండి చికిత్స పొందేవారిసంఖ్య 1954 లో 420. 1958 లో ఇది 1726 వరకు పెరిగింది

1954 లో గుంటూరు మెడికల్ కాలేజిలో క్లినికల్ కోర్సులు ప్రారంభం కావటంతో ఈ ఆస్పత్రికి హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి అనేపేరుపోయి ప్రభుత్వ ఆస్పత్రి అనేపేరు వచ్చింది. అప్పటినుంచి విద్యార్థులు క్రమంగా పెరుగటం కారణంగా, వారికి ఎక్కువ అవకాశాలు గల్గించాలనే కోరిక కారణంగా ఈ ఆస్పత్రినిగూడ క్రమక్రమంగా వృద్ధిచేయాల్సి వచ్చింది. అందుకుగాను ప్రభుత్వం రు. 50 లక్షలు మంజూరుచేసింది. ఈ ధనంతో 1955 లో భవన నిర్మాణం ప్రారంభింపబడింది. ఈ నిర్మాణ కార్యక్రమం ఫలితంగా అధికంగా 400 మంచాలు పట్టేవార్డులు, అన్ని హంగులుగల ఔటు పేషంటువార్డు 100 మంది హౌస్ సర్జనులకు నివసించటానికి వసతి, 100 మంది చివరి సంవత్సరపు వైద్య విద్యార్థులు నివసించటానికి వసతి 250 మంది నర్సులకువసతి ఇలాంటివన్నీ ఉంటవి. స్థింలాంగ్ డి వెంటనే ఒకటి కావాలి. విదేశీ మారకం ఇబ్బంది ఉన్నట్లు చెప్పబడుతున్నది కాని అది అత్యవసరం మంజూరు అయిన రు-50 లక్షలలో ఇప్పటికి 32 లక్షలు ఖర్చయింది- ఇకముందు వెనుకటికన్నా అధికంగా ఈ ఆస్పత్రి ప్రజాసేవచేయగలదు. వైద్యశాఖ డైరెక్టరు మేజరు కె.ఎన్.రావు అధ్యక్షతన ఎంతో అభివృద్ధిసాధించబడింది.

తరువాత మెడికల్ కాలేజి,పిల్స్ పాల్ డాక్టరు డి, జగన్నాథరెడ్డి కాలేజి స్థాపన, దాని అభివృద్ధి. దాని అత్యవసర నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించిన నివేదిక చదివారు-

మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ మాట్లాడుతూ, ఈ ప్రభావమైన ఆస్పత్రి ఒక్క ఆంధ్రప్రదేశ్ కే గాక, భారతదేశం మొత్తానికిఎంతో చెప్పుకోదగినదని, ఆస్పత్రికి కావలసిన స్టీం లాండ్రి విషయంలోగల విదేశీమారకం ఇబ్బందులు ఎలా ఉన్నా, అది వచ్చే ఏర్పాటు చూడవలసిందని కామర్సుమంత్రిత్వశాఖ వారితో తాము చెప్పుతామనీ అలాగే కాలేజీ గ్రంథాలయానికి కావలసిన రు. 2 లక్షలు గూడా వచ్చే విషయం ఆలోచిస్తామనీ అన్నారు.

నెహ్రూ వంటి అనన్య సామాన్యమైన మహా పురుషుడు మనకు నాయకుడుగా ఉండటం వల్లనే మనం ఈనాడు అనేక మహాకార్యాలను సాధించామనీ, ఏరోజు చూచినా భారతదేశంలో ఎక్కడో ఒక చోట చెప్పుకోదగిన ఏ ప్రశంసనీయమైన కార్యక్రమమో, ఏ మహత్తరమైన మార్పో జరుగుతున్నదనీ నిజంగా అందుకు మనం గర్వించాలనీ శ్రీ కర్మార్కర్ అన్నారు.

స్థానిక ఆస్పత్రి త్వరలో ఇంకా అభివృద్ధిచెందనదనీఆయనఆశించారు

శుభాకాంక్షలను డాక్టరు పి. ఎస్. రావు చదివారు.

డాక్టరు మునిస్వామి వందనసమర్పణతో సభసమాప్తమయింది-(స్వవి)

మద్రాసు వ్యాపారికి రెండు నెలల కఠిన శిక్ష

న్యూఢిల్లీ, జనవరి 29

దొంగ పత్రాలు దళులపరిచి,పళ్ళు దిగుమతిచేసేందుకు మద్రాసులోని ఎగుమతి, దిగుమతులశాఖ జాయింటు చీఫ్ కంట్రోలర్ వద్దనుంచి లైసెన్సు పొందినందుకు దిండిగల్లు (మద్రాసు రాష్ట్రం) వ్యాపారికి రెండు నెలల కఠినశిక్ష, 250 రూపాయల జరిమానా విధించారు.

మెసర్స్ కల్లూరార్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్, ఉస్మానీగంజ్ హైదరాబాదు

ఫోన్ 4412.

హైదరాబాదు జనవరి 29

190 శేర్లు, వల్లా ఎక్సు ఎటో

కొర్రలియ్యం	58-4-0 58-12-0
వెంబర్లు కొ॥	54-8-0 58-0-0
పాంబర్లు పా॥	67-0-0 69-0-0
కొత్తపాంబర్లు	57-0-0 58-0-0
సూకలు	39-0-0 43-0-0
వరంగల్ పాం॥ పా॥	69-0-0 78-0-0
కందులుపెద్దవి కొ॥	70-8-0 71-8-0
కందులుచిన్నవి కొ॥	88-0-0 89-0-0
మినుములు	80-0-0 81-8-0
పెసలు కొ॥	68-0-0 70-0-0
శెట్లం	45-0-0 54-0-0
పెసర్లు కొ॥	58-0-0 69-0-0
శెనగొన్నలు	40-0-0 43-8-0
పచ్చగొన్నలు	95-0-0 98-0-0
మిరపకాయలు	120-0-0 180-0-0
పసుపు	50-0-0 58-0-0
పల్లిగడ్డ కొ॥	15-0-0 20-0-0
చింతపండు కొ॥	70-0-0 80-0-0
నల్ల వులువలు	86-8-0 87-0-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
పల్లలు	40-0-0 43-0-0
పెద్ద కందిపప్పు	91-0-0 98-0-0
చిన్న కందిపప్పు	68-0-0 89-0-0
పెసరపప్పు	88-0-0 87-0-0
పెసరపప్పు	85-0-0 89-0-0
మినుపప్పు	80-0-0 87-0-0
బంకపిండి	76-0-0 78-8-0
ఆముదాలు	62-8-0
యెర్రనువ్వులు	88-0-0
యెర్రబొబ్బర్లు	54-0-0

12 శేర్ల

అల్లం	6-0-0 5-8-0
యెల్లిగడ్డ	7-0-0 9-0-0
పల్కునూనె	16-4-0
ఆలుగడ్డలు	3-8-0 4-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

4-2-59 బుధవారం మ్యాటినీతో ప్రారంభం

కడుపుబ్బునవ్వులు, శ్రావ్యమైన సంగీతముతో ప్రేక్షకుల ఆకర్షించు మహత్తర వినోదచిత్రం

విజయా ప్రొడక్షన్స్

అప్పుచేసి పప్పుకూడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, జమున, జగ్గయ్య, సావిత్రి, యస్. వి. రంగారావు, సి. ఎస్. ఆర్, శివరావు, రేలంగి, గిరిజ.

ఇ. వి. సరోజ గేవాకలర్ నృత్యములు.

ఒకే పర్యాయము:

సాగర్ & ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మార్కండేయ - వరంగల్.

విజయా విడుదల.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ మురళీ కృష్ణా ఫిల్మ్స్

* శ్రీ కృష్ణ లీలలు *

[తెలుగు]

తా॥ నళినీజయవంత్, రాజ్‌కుమార్, ప్రేమ్‌అదీప్, ఎస్. ఎన్. త్రిపాఠి, లలితాపావర్.

సాగర్ & అలంకార్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 2-30, 6-15 మరియు 9-30 గం॥

మరియు హనుమాన్ - మహబూబ్‌నగర్.

(Trupix) విజయ విడుదల.

8 వ సంయుక్త వారము

ప్రబోధాత్మకమైన పాటలతో ఆకర్షణీయమైన నృత్యాలతో అన్ని తరగతుల వారినీ ఆనందపరిచే హాస్య, శృంగార, కరుణరస ప్రధానమైన అసమాన సాంఘిక చిత్రం

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

తా॥ సావిత్రి, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రాజసులోచన, కన్నాంబ.

నిర్మాత డి. మధుసూదనరావు దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

ప్యాలెస్ అజంతా రామా

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: సా॥ 2-30, 6-0 మరియు 9-30 గం॥ (నవయుగ రిలీజ్)

Trupix.

మధ్య ప్రదేశ్‌లో ఒక ప్రాథమిక పాఠశాల. కమ్యూనిటి ప్రాజెక్టు క్రింది గ్రామంలో గల యీ పాఠశాల విద్యార్థులు ఉదయమే కూడి ప్రార్థన గీతాలు పాడుతున్న దృశ్యం.

దిహైదాబాద్ ఆల్వీన్ మెటల్ వర్క్సు లిమిటెడ్

మరియు

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్షన్స్ లి.

వివరము:-కంపెనీల భాగస్వామ్యపు పెట్టుబడుల పునర్ వ్యవస్థీకరించు సమయమున పూర్వపు భాగస్వామ్యపు సర్టిఫికెట్లతో నూతన భాగస్వామ్యపు సర్టిఫికెట్ల మార్పు.

ప్రకటన

పూర్వపు భాగస్వామ్యపు సర్టిఫికెట్లు రద్దువరచుచు నూతన భాగస్వామ్యపు సర్టిఫికెట్లను పొందనట్టి భాగస్వాములకు అట్టి సర్టిఫికెట్లను వెంటనే మార్చుకోవలసినదిగా ఇందుమూలమున తెలుపనైనది.

అట్టి భాగస్వాములకు కంపెనీలచే ఉత్తరప్రత్యుత్తరములు పంపు సౌకర్యమునకుగాను తమ అడ్రసులను కంపెనీవారికి అంద జేయవలసినదిగా కోరుచున్నాము.

సనత్‌నగర్ (P. o)
హైదరాబాద్ 18. (ఆ. ప్ర.)
తే. 27-1-1959.

కంపెనీల లెక్కల ఆడిటింగ్

పూర్తి గాకపోవడం వార్షిక సమావేశం జరగకపోవడానికి కారణం కారాదు

న్యూఢిల్లీ, జనవరి 29

ఏకంపెనీగాని వార్షిక సర్వసభ్య సమావేశం జరుపకపోవడానికి ఏడాది అకౌంట్లు ఆడిట్ చేయబడక పోవడం ప్రత్యేక కారణంగా చూపబడరాదని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ నేడొక ప్రకటనచేసింది గడువులోపల సమావేశం జరిగేందుకు వీలుగా లెక్కలు ఆడిట్ చేయించుకోవడానికి అందులో ఉంది.

కంపెనీల చట్టంప్రకారంఆర్థిక సంవత్సరం గడిచిపోయిన పిమ్మట 9 నెలల లోగా వార్షిక సర్వసభ్య సమావేశం జరగాలి. లేకుంటే అందుకు కంపెనీల రిజిస్ట్రార్ నుండిప్రత్యేకానుమతి పొంది ఉండాలి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు ప్రకటన

దిగువ పేర్కొనబడిన పనులకుగాను యీ కార్పొరేషనులోని రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి 26-2-1959 మధ్యాహ్నం 12-0 గం॥ అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదేరోజు సా. 3-0 గంటలకు టెండర్లు తెరువబడును.

రిజిష్టరు కానట్టి కంట్రాక్టర్లుకూడా టెండర్లు పంపవచ్చును. అయితే అట్టివారు కంట్రాక్టు పొందే లోపు రిజిష్టరు చేయించుకొనవలెను. మరియు టెండర్లవెంట, సాల్వెన్సీ, ఇన్‌కంటాక్సు మరియు సేల్స్ టాక్సు సర్టిఫికెట్లు జతపరచవలెను.

పనిపేరు	పనియొక్క అంచనామొత్తం	నగదులో చెల్లించవలసిన డిపాజిట్
సికింద్రాబాదు డిపోవద్ద డిపోఆఫీసుల క్వాంటిన్ మొదలగువాటి నిర్మాణము	రు. 66540-0-0	రు. 1331-0-0

టెండరు ఫారములు, ప్లానులు మొదలగునవి రు. 5/- (వాపసు ఇవ్వబడవు) చెల్లించేయెడల దిగువవారి కార్యాలయమునుండి, కార్యాలయపు పనిరోజులలో పొందవచ్చును.

ముషీరాబాద్,
హైదరాబాద్.

గురుప్రసాద్
ఛీఫ్ ఎగ్జిక్యుటీవ్ ఆఫీసర్

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.

ప్రపంచ శాంతి

[1 వ పేజీ తరువాయి]

ఈ భౌతిక వ్యవహారాలకన్న ఇండియాతో ఆధ్యాత్మిక సంబంధము కూడా ఉందనీ తాను తన కుటుంబంలోని మూడుతరాలుగా ఇండియాతో సంబంధం కలిగి ఉన్నాననీ మాక్మిలన్ ప్రస్తావించాడు. బ్రిటన్‌నుండి ఇండియాకు సంక్రమించిన విషయాలలో ప్రధానమయినది పార్లమెంటరీ సంప్రదాయం అయినందుకు కూడా సంతసిస్తున్నానని ఆయన పేర్కొన్నాడు. ఇండియా గతచరిత్రను, ప్రస్తుతపొన్నత్వాన్ని, ప్రధానినెహ్రూ విశిష్టతను భారత హైకమీషనర్ శ్రీమతివిజయలక్ష్మి పండిట్ చతురిమను ఆయన ప్రశంసించారు. "ఎర్రకోటలో నాకు లభించిన ఘన స్వాగత సన్మానాలను నేనెన్నడూ మరువజాలను- ఆనాడు కూడా నేనుతయారుచేసుకున్న ప్రసంగము చింపి వేసి అప్పటికప్పుడు నా హృదయాన్ని విప్పి మాట్లాడాను" అని మాక్మిలన్ తెలియజేశారు.

శ్రీమతి విజయలక్ష్మి ప్రసంగం

భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ప్రసంగిస్తూ బ్రిటను, భారతదేశాలమధ్య ఎన్నోగాఢలు నడిచాయిగాని ఈనాడు మంచి విషయాలనే సంస్మరించుకోడం ఉచితమన్నారు. మహాత్మాగాంధీ విజ్ఞతతో నాయకత్వంతో వ్యక్తిగత విద్వేషాలు లేకుండా శాంతిప్రదంగా భారతదేశం బ్రిటన్‌నుండి అధికారాన్ని హస్తగతం చేసుకోగలిగిందనీ భారతదేశంలో నవశకానికి ప్రారంభోత్సవము చేసిన ప్రథమ బ్రిటిషర్ లార్డుమౌంట్ బాటెన్ అనీ ఆమె ప్రస్తావించి ప్రస్తుతము ఇండియాలో ఫిలిప్ రాకుమారుని పర్యటనను కూడా పేర్కొన్నారు,

రెండో పంచవర్ష ప్రణాళిక అమలు పట్ల ఎదురైన క్లిష్ట సమస్యలను సర్దుకోడానికి బ్రిటన్‌నుండే గాక రష్యా అమెరికా, పశ్చిమ జర్మనీ, జపాన్‌ల నుండి అందిన సహాయాన్ని ఆమె వెల్లడిస్తూ ఇండియా నవ సమాజ నిర్మాణంలో నిమగ్నమైందన్నారు. స్వాతంత్ర్యం రాకమునుపే ఏనాడో 1929 లో మద్రాసు కాంగ్రెసు మహాసభలలోనే భారతదేశ అత్యుత్తమ ప్రజాస్వామ్యమంటూ ప్రధాని నెహ్రూ తీర్మానాన్ని ప్రతిపాదించి ఉన్నారనీ ఇండియాలో ప్రజాస్వామ్యం [illegible] వంతం కావడానికి ప్రపంచం [illegible] వహించాలనీ శ్రీమతి పండిత పేర్కొన్నారు.

ప్రాచ్య-పాశ్చాత్య తీవ్రతలు, పాకిస్తాన్-ఇండియా విభేదాలు ఎప్పుడో పరిష్కారం కాగలవని ఆమె ఆశించారు. డా॥ బాసు కూడా ప్రసంగించారు.

"పశ్చిమ రాజ్యాల కాళ్లక్రింద గోతులు త్రవ్వడమే"

వాషింగ్టన్, జన 29: శీతల యుద్ధాన్ని ఇక నిలిపివేయాలంటూ రష్యా తెచ్చే ప్రతి ప్రతిపాదన కూడా కమ్యూనిజాన్ని సమర్థవంతంగా నిరోధిస్తున్న పాశ్చాత్య రాజ్యాల కాళ్ళ క్రింద గోతులు తవ్వడమేనని అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ అభిప్రాయం వెల్లడించాడు. విదేశాంగ వ్యవహారాల కమిటీ రహస్య సమావేశంలో మాట్లాడుతూ డల్లెస్ శాంతి సాధనావకాశాలు కనిపిస్తే శిఖరాగ్ర సమావేశంతోపాటు అమెరికా చేయజాలని కృషి ఏమీలేదని అన్నాడు. కాని ప్రజలంతా బేఫర్వా పరిస్థితిలోపడి ఇప్పుడు కావిస్తున్న త్యాగాలూ కృషి ఇక అక్కర లేదని భావించడానికి అవకాశమిచ్చే ఒప్పందాలు మాత్రం పనికిరావని డల్లెస్ హెచ్చరించాడు.

గ్రామ వార్తలు

శ్రీ నిహెచ్. హనుమయ్య స్థల విరాళం

మధిర, జన 29

మధిర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీనిహెచ్- హనుమయ్య వెనుకబడిన తరగతుల బాలికల హాస్టలు నిర్మాణానికై రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా 2 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు-

తాలూకా కాంగ్రెసు భవన నిర్మాణానికిగాను ఆయన మరో 1800 చదరపు గజాల స్థలాన్ని దానమిచ్చారు కూడా-

"దీనవీణ" గ్రంథావిష్కరణ ఉత్సవము

[ఒ-వి]

దుబ్బాక, జన 29

కీ॥ శే॥ వేలేటి అంబదాస్‌శర్మ రచించిన "దీనవీణ" ఖండకావ్య సంపుటి దుబ్బాక సర్వోదయ గ్రంథాలయపక్షమున ముద్రించి వెలువరించబడినది- ఈ గ్రంథమును జనవరి 28వ తేదీ సాయింత్రం శ్రీ శంకర్ రావు [బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్] ఆవిష్కరించారు- శ్రీ ఐ- లింగయ్య [ఎం-ఎల్-సి] అధ్యక్షత వహించారు-

శ్రీకె- చంద్రమౌళి, శ్రీ టి- బాలరాజు, శ్రీపి- భూపతిరెడ్డి. శ్రీ వేలేటి చంద్రయ్య, కీ॥ శే॥ శర్మగారి గుణగణాలను అభివర్ణిస్తూ "దీనవీణ" పుస్తకములోని కొన్ని ఘట్టములు చదివి, వాటిపై పరిశీలన దృష్టితో ఉపన్యసించారు-

గ్రంథాలయ పాలక వర్గము ధన్యవాద సమర్పణతో సభముగిసింది-

దేవరకదిరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికై భూరి విరాళం

ఆత్మకూరు, జన 29

మహబూబ్‌నగర్ జిల్లాస్టేజ్ 1 అభివృద్ధి బ్లాకులోని దేవరకదిరలో ప్రాథమికారోగ్య కేంద్రం స్థాపనకు రు- 10 వేలు విరాళమివ్వడానికి శ్రీ బి- రామస్వామి (ఆత్మకూర్) సంసిద్ధంగా ఉన్నారని ఆత్మకూర్ టి- సి- సి- అధ్యక్షుడు శ్రీ కె- కె- రెడ్డి ద్వారా తెలుస్తున్నది.

ప్రాథమికారోగ్య కేంద్ర స్థాపనకై [illegible]త్వం ఇచ్చేటంత ధనాన్ని ప్రజలు [illegible]డా సమకూర్చాలి. ఇందుకై విరా[illegible] విజ్ఞప్తి చేయబడింది.

మొగిలిగిద్ద హైస్కూలు పరీక్షల్ని గురించిన వార్త ఖండన

మొగిలిగిద్ద, జన 29

మొగిలిగిద్ద విద్యాసమితిఅధ్యక్షులు మాకు యీ దిగువవిధంగా తెలియజేస్తున్నారు:

"19 వ జనవరినాడు గోలకొండ పత్రికలో మాస్థానిక ఉన్నతపాఠశాల పరీక్షల విషయమై ప్రకటించిన లేఖ విషయములను విద్యాసమితి సభ్యులు పరిశీలించినారు. పత్రికలో ఇవ్వబడిన విషయములు పూర్తిగా తూ. చా. తప్పక సత్యదూరములు, ఫీసులెక్కలు మేము పరిశీలించితిమి. వాటిలో ఏలాటి పొరపాట్లు లేవు. పరీక్షలలో జరిగిన విషయములకు ప్రకటితవార్తకు సంబంధం లేదనీ వార్త శుద్ధ అబద్ధమని మా విచారణలో ఋజువు అయినది ఇక శనేశ్వరరెడ్డి అనే విద్యార్థి మా ప్రాంతములో ఎక్కడకూడలేదు. అనవసరమైన ఈ వ్యాఖ్యానము తప్పుడు పేరుతో ఎవరో పంపించిన లేఖ విచారణీయము కనుక ఈలేఖను కూడాప్రకటింతురని ఆశిస్తున్నాము."

భువనగిరి గంజ్ వసూళ్ల వ్యవహారం

భువనగిరి, జన 29

భువనగిరి గంజిలో సుమారు 20 సంవత్సరముల క్రింద స్థానిక వర్తకుల విరాళములతో నిర్మించబడిన దేవాలయము నిర్వహణకై నేటికీ బస్తా 1 కి ఒక నయాపైసా చొప్పున వర్తకులు వసూలు చేస్తున్నారు. కాగా ప్రతి దినము రు. 8 లేక 9 వరకు ప్రోగవుతాయి- ఈ డబ్బు ఏమవుతున్నదో దైవమునకే తెలియదు. ఎవరేని ప్రయాణీకులు దేవాలయములో పడుకున్నచో వారివద్ద సుంకము వసూలు చేస్తున్నారు. మొన్న ఒక ఆర్టిస్టువద్ద రు.2-50అధ్యక్షులుశ్రీగోవర్ధన్ సేటు వసూలు చేసినారు. ఈ వసూళ్ళను గురించి స్థానికంగా కొంత విరసన వినవస్తున్నది. (ఒ. వి)

భారత సేవాశ్రమ సంఘ వార్షికోత్సవము

హైద్రాబాద్, జన 29

భారతసేవాశ్రమ సంఘ వార్షికోత్సవము దోమలగుడాలోని సంఘ శాఖలో జరిగెను. ఈ అవసరమున విశేషంగ పూజ, భజన, యజ్ఞము ఉపన్యాసములు జరిగెను- సంఘ కార్యదర్శి స్వామి శ్రీ అద్వైతానంద మనస్థితిభారతదేశ స్థితిగతులను గూర్చి ఈ కలియుగములో మనము బాగుగా కృషిచేసి ప్రపంచమునకు మంచి ఉదాహరణంగా నిలవాలని అన్నారు-

శ్రీ రాయి బరకతరాయి అధ్యక్షత వహించిరి-

తొలపకు, తడపరకు, గవద బిళ్లలకు కొత్త టీకా మందులు

న్యూయార్కు, జనవరి 29

మామూలు తొలప, తడపతవ్యాధులను నూరింట 75 వంతులు నివారించగల ఒక టీకామందును త్వరలోఅమ్మకానికి తయారుచేయవచ్చునని ఒక అమెరికా మందుల కంపెనీ ఆశిస్తున్నది- పార్క్, డేవిస్ కంపెనీ ప్రెసిడెంట్ హాత్రి జె-లిడన్,ఈసంవత్సరాంతములోగానే ఈరెండు టీకా మందులు మార్కెటులో లభ్యం కావచ్చునన్నారు- ఈకంపెనీ గవద బిళ్లల తనంప్స్) రోగానికి కూడా ఒకటీకా మందు తయారు చేస్తున్నదనీ, అది రెండేళ్ళలో మార్కెట్టుకు రావచ్చుననీ, ఆయన వెల్లడించారు-

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

వాయిదా వేయబడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం ఫిబ్రవరి 4, 5 తేదీల్లో సాయింత్రం 4 గంటలకు దారుష్షఫాలోని కార్పొరేషన్ హాలులో యీ దిగువ అంశాలు పరిశీలించుటకు జరుగుతుంది.

1. 1959-60 కార్పొరేషన్ బడ్జెటును గురించిన స్టాండింగ్ స్థాయి సంఘం సిఫారసులు.

2. ఆక్ట్రాయి సమూనా షెడ్యూలును గూర్చి మున్సిపల్ కార్యదర్శి మెమోరాండం.

3 సుల్తాన్ బజారులో హాయమైన ప్రదేశాలు మూతలు - గోపాల కిషన్ అను విద్యార్థి మృతి-కి చెందిన మున్సిపల్ కమిషనర్ మెమోరాండం.

బి. ఆర్. కపూర్
మునిసిపల్ కార్యదర్శి

బోగస్

స్లాక్‌కోల్ కొనువారికి సదవకాశము

ఈ సంవత్సరములో మీకు అవసరమైనంత స్లాక్‌కోల్‌ను సప్లయి చేయగలిగియున్నాము. మరియు వాగనులుకూడా సులభముగా దొరుకు అవకాశముగలదు. నిరాశచెందక మీకు కావలసిన స్టాకును వెంటనే నిల్వచేసుకోండి.

మెహర్ మంజిల్,
రెడ్‌హిల్స్
హైదరాబాద్-ద.

సెక్రెటరీలు అండ్ ట్రెజరర్లు,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.

బోగస్

కావలెను

తెలుగు వ్రాయను, చదువను వచ్చి సొంత సైకిలు గలిగి జమానతు ఇయ్యగలిగిన ఫీసుబాయ్ మరియు ప్యూన్ కావలెను. వకీలా తీసుకొనుచున్నవారుకూడా ఉపయోగ పడుదురు. వేతనము స్వయంగా మాట్లాడుకొనవచ్చును.

ఇట్లు
మేనేజరు,
గోలకొండపత్రిక.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

ఈ దిగువ ఉదహరించిన పనికి సీలువేసిన టెండర్లు ప్రభుత్వమువారిచే రిజిస్టరయిన కాంట్రాక్టరులనుండి కావలయును.

వ. నెం.	వివరములు	గుత్తపని యొక్క విలువ	ఎర్నెస్టుమని డిపాజిటు	పనిపూర్తి కావలసిన తేది	టెండర్లు చేరవలసిన ఆఖరు తేదీ	కాపీయ
1.	ఆర్.డి.యస్. కెనాల్ డివిజన్ నెం. 2 మైల్ నెం. 58 కంకల్ వర్టు కట్టవలెను.	42,000	1,100	15-6-59	5 2-59	ధరావతు సొమ్ముచలాను ద్వారా వుండవలెను.
1.	ఆర్.డి.యస్. కెనాల్ యొక్క 67 మరియు 68 మైలులో సైడ్ లైనింగు కొరకై సిమింటు స్లాబులు తయారు చేయవలెను.	1,31,000	3,300	15-6-59	5.2 59	—

ముఖ్య విషయము:-1. పని లంప్‌సమ్ గుత్త విధానముగా యివ్వబడును.
2. టెండరు ఫారములు, తదితర వివరములు, ఆర్. డి. యస్. కెనాల్ డివిజన్ నెం. 2 ఉప్పల క్యాంపు, డివిజనల్ ఇంజనీర్ ఆఫీసు సమయములో యివ్వబడును.

సం. మొహ్మద్ యిబ్రహీం
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి టి. ఐ. పి సరకల్, హైదరాబాదు.

నేడే సా॥ 6-15 గం॥ నుండి బ్రహ్మాండమైన విడుదల.

భారతమహిళాలోకమునకు వెలుగునిచ్చు మహోజ్వల భక్తిరస పౌరాణిక చిత్రము

శ్రీ వేంకటేశ్వరవారి

పతిసుకన్య

-: తారాగణం :-

* కృష్ణకుమారి, * అమర్‌నాథ్, * కాంతారావు, * రాజనాల,
* రమణారెడ్డి, * మిక్కిలినేని, * పద్మనాభం.

దర్శకత్వం: చంద్రమోహన్.
సంగీతం: ఘంటసాల.

★

రాజేశ్వర్ సికింద్రాబాద్.
కమల్ హైదరాబాద్.

నేడు 2 ఆటలు:. 6.15 మరియు 9-30 గంటలకు.

నగరలో లక్ష్మి - వరంగల్.

★

మహేశ్వరి పిక్చర్స్ విడుదల-

(Trupix)